జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 29 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 259 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# నా బలం, బలగం తెదేపా






- నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: చంద్రబాబు
- దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తా
- కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి తెదేపా కారణం
- హైదరాబాద్‌లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశాం.

ప్రజాజ్యోతి కడప

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహానాడులో ఆయన మాట్లాడుతూ.. ఇంతవరకు శక్తిమేర పార్టీని సమర్థంగా నడిపానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నా బలం, బలగం.. టీడీపీ నాయకులు, కార్యకర్తలేనని పేర్కొన్నారు. ఇంతవరకు జరిగిన అన్ని మహానాడుల కంటే కడప మహానాడు ప్రత్యేకమన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు టీడీపీ ఉంటుందని, రానున్న 40 ఏళ్లకు ప్రణాళికలు రూపొందించుకున్నామని స్పష్టం చేశారు. ఫ్యాక్షనిజం, నక్సలిజాన్ని తుదముట్టించిన పార్టీ టీడీపీ అన్నారు. గత ఐదేళ్లు ఏపీలో శాంతిభద్రతలు లేవని, వైసీపీ హయాంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయిని హత్య చేసి ఆ నింద మనపై మోపాలని చూశారని అయితే తప్పు చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదన్నారు. తప్పు చేసిన వారిని ఎట్టిపరిస్థితిలోనూ వదిలిపెట్టేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. తెదేపా అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుంది. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు ఖర్చు చేశాం. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతో పాటు మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం" అని చంద్రబాబు అన్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో గంజాయిని పూర్తిగా నియంత్రిస్తామన్నారు. శాంతిభద్రతలను ఎవరూ తమ - మిగతా 3లో



## మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం

- ప్రభుత్వ ఏర్పాటునకు తాము సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తోక్చోమ్ రాధేశ్యామ్
- మొత్తం 44 మంది ఎమ్మెల్యేలు ప్రజాభీష్టం మేరకు మణిపూర్‌లో ప్రభుత్వ ఏర్పాటునకు సిద్ధంగా ఉన్నారు.

# చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన



- టీడీపీ అంటే.. తెలుగు డ్రామా పార్టీ.
- చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నారు
- సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు
- రాసిపెట్టుకోండి.. రిటర్న్ గిఫ్ట్‌లు ఇద్దాం: వైఎస్ జగన్
- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది
- తప్పుడు కేసులు పెడుతున్నారు, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు.
- చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన: వైఎస్ జగన్

ప్రజాజ్యోతి గుంటూరు

తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంపై, ఆ పార్టీ అధినేత చంద్రబాబు పై మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బుధవారం పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులతో భేటీలో బాబు సర్కార్ ఎన్నికల హామీల అమలును ప్రశ్నించారాయన. టీడీపీ అంటే.. తెలుగు డ్రామా పార్టీ. మహానాడు పెద్ద డ్రామా. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నారు. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుంది?. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సమస్యలు చెప్పి, ఎక్కువ పరిష్కారాలు పొందిన వాళ్లు టీడీపీ వాళ్లే. ఎమ్మెల్యేలు వద్దన్నా.. వారికి మనం మంచి చేశాం. కానీ, - మిగతా 3లో



## 14 పంటలకు ఎంఎస్‌పీ పెంపు

- బద్వేల్-నెల్లూరు 4లేన్ రోడ్డు అభివృద్ధికి కేంద్రం ఆమోదం
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.
- బద్వేల్-నెల్లూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణకు ఆమోదం
- 3,653 కోట్ల రూపాయలతో బద్వేల్-నెల్లూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణ
- రత్లాం-వార్ధా మధ్య రైల్వే లైన్‌కు ఆమోదం



## ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆర్మీ అధికారులు

- ఇంతకంటే సాక్ష్యం ఏంకావాలి
- ఆ దేశ ఉగ్రవాదానికి సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో ఎన్నో సాక్ష్యాలున్నాయి
- జాతీయ భద్రత, దేశ సార్వభౌమాధికారం అనేవి రాజకీయ విభేదాలకు అతీతం
- పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందనడానికి ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయి

## కొవిడ్ మళ్లీ పెరగడానికి కారణమేంటీ? ఆందోళన అవసరమా?!

- తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు
- కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్‌ఎఫ్.7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం ఇదివరకే వెల్లడి
- కొవిడ్ నిర్ధారణ పరీక్షలు విస్తృతం



## అంతిమ లబ్ధిదారునికి నగదు ఎలా చేరవేశారు?

- రాజ్ కెసిరెడ్డిని ప్రశ్నించిన ఈడీ
- సుమారు 100 ప్రశ్నలు అడిగి స్టేట్ మెంట్ రికార్డ్ చేసినట్లు సమాచారం.
- ఇప్పటికే మద్యం స్కామ్‌లో జరిగిన అక్రమ లావాదేవీలపై మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం ఈడీ కేసు నమోదు



ప్రజాజ్యోతి విజయవాడ


మద్యం కేసులో కీలక నిందితుడు రాజ్ కెసిరెడ్డి వాంగ్మూలాన్ని ఈడీ అధికారులు నమోదు చేశారు. ఇవాళ ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈడీ అధికారులు జైల్లో రాజ్ కెసిరెడ్డి నుంచి సమాచారం రాబట్టారు. మద్యం కేసులో నగదు అక్రమ రవాణాపై కెసిరెడ్డిని - మిగతా 3లో

# ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆర్మీ అధికారులు




**సింగపూర్:** పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఎండగట్టారు. ఆ దేశ ఉగ్రవాదానికి సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో ఎన్నో సాక్ష్యాలున్నాయని చెప్పారు. జాతీయ భద్రత, దేశ సార్వభౌమాధికారం అనేవి రాజకీయ విభేదాలకు అతీతమమని చెప్పారు. ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగా అధికారంలో ఉన్న ప్రభుత్వంతో తమకు విభేదాలు ఉండొచ్చని, కానీ నా దేశం, నా దేశ భద్రత విషయానికి వచ్చేటప్పటికి శక్తివంచన లేకుండా పోరాడతామని అన్నారు. దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని, అలాంటి సందర్భాల్లో రాజకీయ ప్రయోజనాలను పట్టించుకోమని తెలిపారు. పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందనడానికి ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయని, ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాక్ మిలటరీ ఉన్నతాధికారులు పాల్గొనడమే ఇందుకు బలమైన నిదర్శనమని అన్నారు. పబ్లిక్ డొమైన్‌లో అందరూ వీటిని చూశారని, ఇంతకంటే సాక్ష్యం ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు. జాతీయ భద్రతకు సంబంధించిన కీలక మెసేజ్‌లను విస్తృత వ్యాప్తిలోకి తీసుకువస్తూ సోషల్ మీడియా సత్తా చాటుకుంటోదన్నారు. సంప్రదాయ దౌత్యం కంటే వేగంగా సోషల్ మీడియా దూసుకెళ్తోందని ప్రశంసించారు. ఇండియన్ హైకమిషనర్ శిల్పక్ అంబులే మాట్లాడుతూ, ఇండియా-సింగపూర్ మధ్య 60 ఏళ్ళుగా బలమైన సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. పరస్పరం మరింత సహకరించేదుకు డిజిటల్ స్పేస్, స్కిల్లింగ్, హెత్, మారటైమ్, ఎయిర్ కనెక్టివిటీ, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి ఆరు కీలక రంగాలను గుర్తించామని చెప్పారు. జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా సారథ్యంలో సింగపూర్‌లో పర్యటిస్తున్న ఎంపీ ప్రతినిధుల బృందంలో అపరాజిత సారంగి (బీజేపీ), టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ, బ్రిజ్ లాలా (బీజేపీ), జాన్ బ్రిట్రాస్ (సీపీఎం), ప్రదాన్ బారుహ్ (బీజేపీ), హేమాంగ్ జోషి (బీజేపీ), సల్మాన్ ఖుర్షీద్, మోహన్ కుమార్ ఉన్నారు.

# కొవిడ్ మళ్లీ పెరగడానికి కారణమేంటీ? ఆందోళన అవసరమా?!



**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో కొవిడ్ కేసులు మళ్లీ కలకలం రేపుతున్నాయి. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. మంగళవారం రాత్రి నాటికి దేశంలో 1010 క్రియాశీల కేసులు ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం ఇదివరకే వెల్లడించింది. ఇతర దేశాలతో పోలిస్తే.. మన దగ్గర వైరస్ వ్యాప్తి తక్కువగానే ఉన్నప్పటికీ జాగ్రత్తగా ఉండాలని వైద్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ మధ్య కాలంలో కొవిడ్ కేసులు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు. గతంలో ఇన్ఫెక్షన్లు సోకడం, టీకాలు వేసుకోవడం ద్వారా వచ్చిన రోగనిరోధక శక్తి క్షీణించడం కూడా ఒక కారణమని పేర్కొంటున్నారు. ఇమ్యూనిటీ క్షీణించడం ద్వారా వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వ్యక్తులు తిరిగి వైరస్ బారిన పడే అవకాశం ఉండొచ్చని విశ్లేషిస్తున్నారు. అయితే, జేఎన్.1 ఉపరకమైన ఎన్‌బీ 1.8.1 వంటి కొత్త వేరియంట్లు బాధితులపై తీవ్రమైన ప్రభావం చూపినట్లు మాత్రం ప్రస్తుతానికి ఎలాంటి రుజువల్లేవు.

**కొవిడ్ నిర్ధారణ పరీక్షలు విస్తృతం చేయాలి**

ఇతర శ్వాసకోశ వ్యాధుల్లాగే కరోనా కూడా చల్లని, అధిక తేమతో కూడిన పరిస్థితుల్లో వేగంగా వ్యాప్తి చెందే లక్షణం కలిగినదే. దేశంలోని అనేక నగరాల్లో సీజనల్ ఫ్లూ, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లు పెరుగుతున్న వాతావరణం కూడా కరోనా వ్యాప్తికి అనుకూలంగా ఉన్నట్లు కనబడుతోంది. మరీ ముఖ్యంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో రుతుపవనాలు ముందుగానే రావడం వల్ల గాలిలో తేమ శాతం అధికంగా ఉండటం కూడా ఈ వైరస్ మళ్లీ వ్యాప్తి చెందడానికి కారణం కావొచ్చనే విశ్లేషణలూ వినబడుతున్నాయి. దీనికితోడు ప్రస్తుత పరిస్థితుల్లో కొవిడ్ టెస్టింగ్, జన్యుపరమైన నిఘా తగ్గడం వంటివీ మరో కీలకాంశమని పలు కథనాలు పేర్కొంటున్నాయి.

కొవిడ్-19ను ఎండమిక్‌గా గుర్తించినప్పటి నుంచి సాధారణ పరీక్షలు, జన్యుశ్రేణిపై విశ్లేషణలు, పర్యవేక్షణ కొరవడిన నేపథ్యంలో ఈ వైరస్ మళ్లీ వ్యాపించడానికి కారణమని పలువురు విశ్లేషిస్తున్నారు. సింగపూర్, ఇతర ఆగ్నేయాసియా దేశాల్లో ఇటవల కేసులు పెరుగుతున్నాయి. మే మాసం తొలి రోజుల్లో సింగపూర్‌లో దాదాపు 30శాతం మేర ఇన్ఫెక్షన్లు పెరిగాయి. అయితే, భారత్‌లో మాత్రం కొవిడ్ వ్యాప్తి ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతానికి పరిమితమైనట్లు కనబడుతోంది. దేశంలో ప్రస్తుతం ఉన్న క్రియాశీల కేసుల్లో ఒక్క కేరళలోనే దాదాపు 43శాతం ఉండగా.. మహారాష్ట్ర 21శాతంతో రెండో స్థానంలో, ఢిల్లీ, గుజరాత్ , తమిళనాడు వరుసగా 10, 8, 7శాతాలతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. అయితే, ప్రపంచంలో కొవిడ్ కేసులు మళ్లీ పెరుగుతుండటంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం అప్రమత్తమైంది. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న వేరియంట్‌లలో ఏదీ ఆందోళనకరమని నిర్ధారణ కాలేదు. దేశంలో తాజా పరిణామాల నేపథ్యంలో కొవిడ్ వ్యాప్తిని కట్టడి చేసేందు వైరస్ లక్షణాలు ఉన్నవారిని గుర్తించేందుకు టెస్టులు పెంచాలని ఆరోగ్యశాఖ సూచిస్తోంది. అలాగే, 60 ఏళ్లు పైబడిన వారు, ఇప్పటికే పలు అనారోగ్యాలతో బాధపడుతున్న వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య రంగ నిపుణులు సూచిస్తున్నారు. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించడం, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, కొవిడ్ లక్షణాలు ఏవైనా కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లడం వంటి చర్యలు పాటించాలని కోరుతున్నారు.

# కళ్లెదుటే శత్రువున్నా వెరవని నారీమణి.. ‘సిందూర్’కు సిసలైన అర్థం నేహా భండారి



**జమ్మూ:** కంటికి కన్పించేంత దూరంలో శత్రువు.. దాడుల రూపంలో ముంచుకొస్తున్న ముప్పు.. అలాంటి సమయంలో ప్రత్యర్థికి ఎదురొడ్డి పోరాడటం అంటే అంత సులువైన విషయం కాదు. కానీ, ఆమె ఎదురునిలవడమే గాక.. తన సైన్యంతో శత్రుమూకలను తరిమికొట్టింది. ఆమే అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి ఆపరేషన్ సిందూర్ వేళ ఆమె చూపిన ధైర్య సాహసాలు అసమానం. ఆ సమయంలో అంతర్జాతీయ సరిహద్దుల్లో ఒక బోర్డర్ అవుట్‌పోస్ట్‌ను కమాండ్ చేసిన ఏకైక మహిళా బీఎస్ఎఫ్ అధికారి ఆమే కావడం విశేషం.


**ఎవరీ నేహా భండారి..?**

ఉత్తరాఖండ్‌కు చెందిన నేహా భండారి 2022లో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)లో చేరారు. ఈమెది సైనిక కుటుంబ నేపథ్యం. తాత ఆర్మీలో పనిచేయగా.. తండ్రి సీఆర్పీఎఫ్‌లో పనిచేసి రిటైర్ అయ్యారు. తల్లి కూడా ప్రస్తుతం సీఆర్పీఎఫ్ విభాగంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. వీరి కుటుంబం నుంచి సైన్యంలో చేరిన మూడో తరం వ్యక్తి ఈమె. ప్రస్తుతం జమ్మూలోని అఖ్నూర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పోస్ట్‌లో అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

**150 మీటర్ల దూరంలో శత్రువు ఉన్నా..**

నేహా విధులు నిర్వర్తిస్తున్న పోస్ట్‌కు కేవలం 150 మీటర్ల దూరంలోనే పాకిస్థానీ పోస్టు ఉంది. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత నుంచే ఈ సరిహద్దుల్లో అలజడి వాతావరణం కొనసాగిన సంగతి తెలిసిందే. ఇక, ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో పాక్ రేంజర్లు మన భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని కాల్పులకు పాల్పడ్డారు. వాటిని నేహా నేతృత్వంలోని బృందం సమర్థంగా ఎదుర్కొంది. మరో ఆరుగురు మహిళా కానిస్టేబుళ్లతో కలిసి శత్రు దాడిని ఆమె తిప్పికొట్టారు. “అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వర్తించినప్పటికీ.. చాలా గర్వంగా ఉంది. నా ఆధ్వర్యంలో మూడు పోస్టులు ఉన్నాయి. అక్కడి సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పాక్ దాడులను ఎదుర్కొన్నాం. శత్రు సైన్యం లొకేషన్లను టార్గెట్ చేసి అందుబాటులో ఉన్న ప్రతి ఆయుధంతో ప్రతిదాడి చేశాం. మా సిబ్బందిలో ప్రతి ఒక్కరూ ఏ మాత్రం వెరవకుండా నిలిచారు. ఎందుకంటే మేం పనిచేస్తున్నది దేశ ప్రజల రక్షణ కోసం” అని ఆమె పీటీఐతో మాట్లాడుతూ గర్వంగా తెలిపారు. “పురుష సిబ్బందితో పోలిస్తే మహిళలు ఏమాత్రం తక్కువ కాదని నిరూపించాం. నాతో పాటు 18-19 మహిళా బోర్డర్ గార్డులు ఉన్నారు. ఇందులో ఆరుగురు గన్ పొజిషన్లలో ఉంటూ శత్రు దాడిని నేరుగా ఎదుర్కొన్నారు. పాక్ వైపు నుంచి వస్తున్న డ్రోన్లు, మోర్టార్ షెల్స్‌ను మేమంతా సమర్థంగా కూల్చేశాం” అని నేహా వెల్లడించారు. వీరి బృందంపై బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. “ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్‌లోని మహిళా సిబ్బంది అద్వితీయ పాత్ర పోషించారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లేందుకు వారికి అవకాశం ఉన్నప్పటికీ.. ఫార్వర్డ్ పోస్ట్‌లోనే ఉన్నారు. పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తించి శత్రువులకు గట్టిగా బుద్ధి చెప్పారు. ‘ఆపరేషన్ సిందూర్’కు అసలైన నిదర్శనంగా నిలిచారు” అని ఆయన ప్రశంసించారు.

## మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం



**ఇంఫాల్:** మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ప్రభుత్వ ఏర్పాటునకు తాము సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తోక్చోమ్ రాధేశ్యామ్ బుధవారం ప్రకటించారు. ఈ మేరకు తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో కలిసి బుధవారం ఆయన ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం రాధేశ్యామ్ మీడియాతో మాట్లాడారు. మొత్తం 44 మంది ఎమ్మెల్యేలు ప్రజాభీష్టం మేరకు మణిపూర్‌లో ప్రభుత్వ ఏర్పాటునకు సిద్ధంగా ఉన్నారు. ఈ విషయాన్ని గవర్నర్‌కు తెలియజేసేందుకు 10 మంది ఇక్కడికి వచ్చాం. అయితే ఈ విషయంలో తుది నిర్ణయం అధిష్టానం చేతుల్లోనే ఉంది” అని స్పష్టం చేశారు. సీఎం అభ్యర్థిపై ఏకాభిప్రాయం కుదిరిందా? అనే ప్రశ్నకు రాధేశ్యామ్ సమాధానం దాటవేశారు. 2023 మేలో మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలతో హింసాత్మక పరిస్థితులు ఏర్పడ్డాయి. దాదాపు 20 నెలలపాటు అవి కొనసాగాయి. ఈ అల్లర్లలో 250 మంది మరణించగా.. వేల మంది మణిపూర్ నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీన సీఎం పదవికి రాజీనామా చేశారు. అయితే.. సీఎం అభ్యర్థిపై రాష్ట్ర పార్టీలో ఏకాభిప్రాయం రాని నేపథ్యంలో రాష్ట్రపతి పాలన వైపే కేంద్రం మొగ్గుచూపింది. దీంతో ఫిబ్రవరి 13వ తేదీ నుంచి రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది. మణిపూర్ 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 32 సీట్లు నెగ్గింది. మొత్తం 60 సీట్లకుగానూ బార్డర్ మెజారిటీ దక్కించుకున్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ శాసనసభ పదవీకాలం 2027 వరకు ఉంది. అయితే హింస కారణంగా సీఎం రాజీనామాతో.. రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది.

## 14 పంటలకు ఎంఎస్‌పీ పెంపు..



**ఢిల్లీ:** కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10-11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ భారీగా పెంచినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్‌పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్‌పీ కోసం రూ.2.7లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లుతో పాటు అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మరోవైపు, ఏపీలోని బద్వేల్- నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది.

**ఏ పంటకు ఎంఎస్‌పీ ఎంత పెంచారంటే..**

వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్‌పై కనీస మద్దతు ధర కేంద్రం పెంచింది. వీటిలో వరి సాధారణ, గ్రేడ్- ఏలకు రూ.69 పెంచగా.. జొన్నలు రూ. 328బీ సజ్జలు రూ.150బీ రాగులు రూ.596బీ మొక్కజొన్న రూ.175బీ కందిపప్పు రూ.450బీ పెసర రూ.86బీ మినుములు రూ.400బీ వేరుశెనగ రూ.480బీ పొద్దుతిరుగుడు రూ.441బీ సోయాబీన్ రూ.436బీ కుసుమలు రూ.579బీ వలిశలు (గడ్డినువ్వులు) రూ.820బీ పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధరను పెంచారు.

## పాపం కమల్ హాసన్.. సిద్ధరామయ్య సెటైర్లు



**బెంగళూరు:** కన్నడ భాష తమిళం నుంచే పుట్టిందన్న ప్రముఖ నటుడు కమల్ హాసన్ వ్యాఖ్యలపై కన్నడనాట తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అన్నాయి. ఈ క్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కమల్ కామెంట్‌పై స్పందించారు. కన్నడ భాషకు ఎంతో చరిత్ర ఉంది. పాపం కమల్ హాసన్‌కు ఆ విషయం తెలియకపోయి ఉండొచ్చు అంటూ సిద్ధరామయ్య అన్నారు. మరోవైపు కర్ణాటక బీజేపీ చీఫ్ విజయేంద్ర యడియూరప్ప సైతం కమల్ వ్యాఖ్యపై మండిపడ్డారు. “మాతృభాషను ప్రేమించడం మంచిదే అయినా.. ఇతర భాషలను అవమానించడం సరైంది కాదని అన్నారాయన. ఇది కన్నడ ప్రజలను మాత్రమే కాదు.. శివరాజ్ కుమార్ లాంటి అగ్రనటుడిని కూడా అవమానించడమే. కన్నడ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించిన కమల్ తక్షణమే క్షమాపణలు చెప్పాలి” అని విజయేంద్ర డిమాండ్ చేశారాయన. చెన్నైలో జరిగిన థగ్ లైఫ్ చిత్ర ఈవెంట్‌లో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్‌ను ఉద్దేశిస్తూ “మీ భాష(కన్నడ) కూడా తమిళం నుంచే పుట్టింది’ అని అన్నారు. ఈ కామెంట్‌పై ఇటు రాజకీయంగా, అటు సోషల్ మీడియాలోనూ కమల్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కన్నడ పరిరక్షణ సంస్థ కర్ణాటక రక్షణ వేదిక కమల్ వ్యాఖ్యలపై భగ్గుమంది. క్షమాపణలు చెప్పకపోతే సినిమా విడుదలను అడ్డుకుంటామని హెచ్చరించింది. మణిరత్నం డైరెక్షన్‌లో కమల్ హాసన్, శింబు, త్రిష, అభిరామి లీడ్ రోల్స్‌లో నటించిన థగ్ లైఫ్ సినిమా జూన్ 5వ తేదీన విడుదల కావాల్సి ఉంది.

# చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన

-మొదటిపేజీ తరువాయి

ఈరోజు చంద్రబాబు అన్యాయాలు చేస్తున్నారు. దీనికి వడ్డీ సహా చెల్లిస్తాం. అప్పుడే మరోసారి ఇలాంటి తప్పులు చేయడానికి భయపడతారు" అని జగన్ అన్నారు.

చంద్రబాబు.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికొదిలేశారు. 143 హామీలను పూర్తిగా పక్కనపెట్టారు. చిన్నహామీ అయిన ఉచిత బస్సుకోసం కూడా ప్రజలు ఎదురుచూస్తున్నారు. గ్యాస్ సిలెండర్లు కూడా సరిగ్గా ఇవ్వలేకపోయారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువులు అటకెక్కాయి. సీబీఎస్ఈ, టోఫెల్, నాడు-నేడు, పిల్లలకు ట్యాబులు అన్నీ ఆగిపోయాయి. మా హయాంలో ప్రతి మూడు నెలలకూ ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చేవాళ్లం. కూటమి ప్రభుత్వంలో అమ్మ ఒడికి పంగనామాలు పెట్టారు. ఫీజు రియంబర్స్‌మెంట్, వసతి దీవెన లేదు. చదివించలేక పిల్లలను పనులకు పంపే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఆరోగ్య శ్రీనికూడా పూర్తిగా నిర్వీర్యం చేశారు. పేషెంట్లకు ఆరోగ్య శ్రీ అందని పరిస్థితి నెలకొంది. పేదలు వైద్యంకోసం అప్పులు పాలు అవుతున్నారు. చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఏడాది కాలంగా రైతు భరోసా లేదు. ధాన్యం సహా ఏ పంటకూ కనీస మద్దతు ధరలు రావడంలేదు. ధాన్యానికి కనీస మద్దతు ధరే కాదు, జీఎల్టీ రూపంలో ప్రతి ఎకరాకు రూ.10వేలు అదనంగా రైతుకు వచ్చేది. మిరప, పత్తి, చీనీ, టమోటో.. పొగాకు.. ఇలా ఏ పంట తీసుకున్నా రైతులకు ధరలు రాడంలేదు. రైతు బతుకు దళారీ పాలయ్యింది:ఏడాది కాలంలో ఒక్క ఉద్యోగంకూడా ఇవ్వలేకపోయారు. ఉన్న ఉద్యోగాలూ పీకేస్తున్నారు. 2.6 లక్షల మంది వాలంటీర్లు, 15వేల మంది బెవరేజెస్ కార్పొరేషన్లు, రేషన్ వాహనాల మీద ఆధారపడ్డ 20వేల మంది ఇలా మొత్తంగా 3లక్షల ఉద్యోగాలను తీసేశారు. మన పాలనలో ఉద్యోగస్తుల్లో చంద్రబాబు విషం నింపారు. ఇప్పుడు ఒక్కరికీ ఐఆర్ ఇచ్చిన పాపాన పోలేదు, పీఆర్సీ లేదు. మూడు డీఏలు పెండింగ్, బకాయిలు పెండింగ్. చంద్రబాబును ఎందుకు తెచ్చుకున్నామని ఉద్యోగులు తలపట్టుకుంటున్నారు. ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, రాజధాని పనులు.. లిక్కర్ ఇలా దేన్నీ వదలకుండా దోచేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో మనం రూ.2.73లక్షల కోట్లు డీబీటీ చేశాం. జగన్ చేశాడు, ఇప్పుడు చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడు. మరణం తర్వాత ప్రతి ఇంట్లో నేను బతికే ఉండాలని ఆశపడ్డాను. అందుకే నేను ఇచ్చిన మాట నిలబెట్టుకోగలిగాను. కానీ చంద్రబాబు బటన్ నొక్కడంలేదు, దోచేసుకోవడం, దోచేసినది పంచేసుకోవడం చేస్తున్నాడు. రాష్ట్రానికి వచ్చిన ఆదాయాలు కూడా తగ్గిపోయాయి. దేశం మొత్తం 11 శాతం పెరిగితే.. మనకు 3శాతం పెరిగాయి. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు టీడీపీకి చెందిన గజ దొంగల ముఠా జేబుల్లోకి పోతోంది" అని జగన్ అన్నారు.

రాసిపెట్టుకోండి.. రిటర్న్ గిఫ్ట్‌లు ఇద్దాం: వైఎస్ జగన్

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోందని, తప్పుడు కేసులు పెట్టడంతో పాటు దొంగ సాక్ష్యాలూ సృష్టిస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భేటీలో.. వైఎస్సార్‌సీపీ నేతలపై కొనసాగుతున్న కక్ష సాధింపు రాజకీయాలను ప్రస్తావిస్తూనే కూటమి కనుసన్నల్లో పని చేస్తున్న అధికారులకు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. తప్పుడు కేసులు పెడుతున్నారు, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. పల్నాడులో టీడీపీలో రెండు వర్గాల మధ్య ఆధిపత్యపోరులో హత్యలు జరిగాయి. హత్యకు ఉపయోగించిన వాహనం ఎవ్వరిదో తెలుసు, చంపిన వాళ్లు ఎవ్వరో తెలుసు. టీడీపీలో గ్రూపుల తగాదాలే దీనికి కారణమని స్వయంగా ఎస్పీ చెప్పారు. ఇప్పుడు మన పార్టీ ఇన్‌ఛార్జి పిన్నెల్లిమీద కేసులు పెట్టారు.

ఇల్లీగల్ మైనింగ్ లేదని అధికారులు రిపోర్టు ఇస్తే.. తప్పుడు కేసు, తప్పుడు సెక్షన్లు పెట్టి మాజీ మంత్రిని కాకాణిని అరెస్టు చేశారు. టీడీపీ కార్యాలయంపై ఘటన విషయంలో ఇప్పుడు ఆర్కేమీద కేసు పెడుతున్నారు. ఈ మధ్యకాలంలో అనేక దారుణాలు కూడా వెలుగు చూస్తున్నాయి. చట్టం, రాజ్యాంగం ఉల్లంఘనకు గురవుతోంది అని అన్నారాయన.

రిటర్న్ గిఫ్ట్ తప్పదు

ఈ సారి 2.0లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుంది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మాత్రమే కాదు, కార్యకర్తలకూ ప్రాధాన్యత ఉంటుంది. కార్యకర్తల బాగోగులను చూసుకుంటాం. కార్యకర్తలకు జరిగిన ప్రతి కష్టం, ప్రతి అన్యాయాన్ని గమనిస్తున్నాం. అన్యాయం ఎవరు చేసినా.. మీకు ఇష్టం వచ్చిన పుస్తకంలో రాసుకోండి. మనం వచ్చిన తర్వాత కచ్చితంగా వడ్డీ సమా రిటర్న్ గిఫ్ట్‌లు ఇస్తాం. చేసినవాళ్లే కాదు, వీళ్లతో కుట్రలు పన్నుతూ చేయించనవారినికూడా సప్త సముద్రాల అవతల ఉన్నా, రిటైర్డ్ అయినా సరే చట్టం ముందు నిలబెడతాం. అన్యాయాలు చేయడానిక వీరికి యూనిఫాం ఇవ్వలేదు. న్యాయంగా, ధర్మంగా విధులు చేయడానికి వీరికి యూనిఫాం ఇచ్చింది" అని జగన్ అన్నారు.

చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన: వైఎస్ జగన్

ప్రజలకు మనం చేసిన మంచి ఎక్కడకూ పోలేదని, కానీ కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి(%ూ జ్ఞుస్త్రుఅ వీశీష్ణుఅ =వఎఎం%) అన్నారు. బుధవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రతినిధులతో భేటీ అయిన ఆయన.. కీలక వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో మీ అందరికీ తెలిసిందే. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. మన హయాంలో.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాం. సీఎం కార్యాలయం నుంచి ప్రతి కార్యాలయంలోనూ కూడా మేనిఫెస్టో పెట్టాం. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ దాన్ని అమలు చేసేట్టుగా చేశాం. 99శాతం హామీలను అమలు చేశాం. అంత గొప్పగా ప్రజలకు మేలు చేశాం. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశాం. కానీ, చంద్రబాబుది(%జష్ట్రుఅంతీుఖ్రుఎబ%) దౌర్భాగ్యపు పాలన. తాను ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నుంచే చంద్రబాబు అరాచకాలను ప్రోత్సహించాడు. ఇలాంటి పరిస్థితుల్లో మన పార్టీల్లో చిన్న చిన్న పదవుల్లో ఉన్నవారు చంద్రబాబు కుట్రలకు తలొగ్గక విలువలు చాటారు. అందుకు మీ అందరికీ హ్యాట్సాఫ్ చెప్తున్నా. ప్రజలకు మనం చేసిన మంచి ఎక్కడకూ పోలేదు. చంద్రబాబు పాలనకు, మన పాలనకు తేడా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలకు మంచి చేశామన్న తృప్తి మనకు ఉంది. వైఎస్సార్‌సీపీ(%ూ=జూ%)కి చెందిన ఏ కార్యకర్త అయినా, ఏ నాయకుడు అయినా రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి పలానా వైఎస్సార్‌సీపీ వాళ్లం అని చెప్పే ధైర్యం ఉంది. రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్లు ధైర్యంగా చెప్పుకోగలరా?. టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారు" అని జగన్ అన్నారు.

# మహానాడులో అంతా చినబాబుదే

**కడప :** కడప మహానాడులో నారా లోకేశ్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. మహానాడు వేదికగా ఆరు శాసనాలను ప్రకటించారు. నారా లోకేశ్ ప్రసంగం కూడా కార్యకర్తలే తనకు అధినేతలు ఆయన చెప్పుకొచ్చారు. భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకే పెద్దపీట వేస్తుందని కూడా మహానాడు వేదికగా లోకేశ్ హామీ ఇచ్చారు. కార్యకర్తలు నేతలపైన ఆధారపడవద్దని జనంలోకి వెళ్లాలని, అప్పుడే వెతుక్కుంటూ తెలుగుదేశం పార్టీ మీ వెంట వస్తుందని నారా లోకేశ్ అసలు సీక్రెట్ చెప్పుకొచ్చారు. కార్యకర్తల సంక్షేమానికి తమ పార్టీ ఎప్పుడూ పాటుపడుతూనే ఉంటుందని, అందుకే దేశంలో ఏ పార్టీకి లేనంతగా కోటి సభ్యత్వాలు ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉన్నాయని లోకేశ్ అన్నారు.. ఇక నారా లోకేశ్ ఈ మహనాడులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికవుతారన్న ప్రచారం ఊపందుకోవడంతో ఉన్నత స్థాయిలో ఉన్న నేతల నుంచి దిగువ స్థాయి నేతల వరకూ నారా లోకేశ్ దృష్టిలో పడటానికి ప్రయత్నించేందుకు ఎక్కువ పాటుపడుతున్నట్లు కనిపించింది. నారా లోకేశ్ ప్రసంగానికి మంచి రెస్పాన్స్ రావడం బట్టి లోకేశ్ నాయకత్వాన్ని తాము సమర్థిస్తున్నామని చప్పట్లతో చెప్పకనే నేతలు, కార్యకర్తలు చంద్రబాబుకు చెప్పేశారు. ప్రధానంగా తనకు పుంగనూరులో అంజిరెడ్డి తాత, మంజుల అక్క, పల్నాడులో తోట చంద్రయ్య తనకు స్ఫూర్తి అంటూ చెప్పుకొచ్చిన లోకేశ్ వారిని ఆదర్శంగా తీసుకుని తాను ముందుకు వెళతానని కూడా చెప్పుకొచ్చి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు... నారా లోకేశ్ కు ఈ మహానాడు ఎంతో ప్రత్యేకం. ఇప్పటి వరకూ ఎన్ని మహానాడులు జరిగినప్పటికీ గత మహానాడులో పార్టీ అధికారంలో లేదు. అయినా లోకేశ్ అప్పుడు తన ప్రసంగంతో కొంత కార్యకర్తల్లో ఉత్సాహం నింపినా, కడప జిల్లాలో జరిగే మహానాడు మాత్రం తనలోని నాయకుడిని కార్యకర్తలకు చూపించిన తర్వాత మాత్రమే ఆయన లీడర్ గా ఎదిగానని చెప్పుకోవడానికి ఏమాత్రం సంకోచించలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయిన మంగళగిరి నుంచి మాత్రమే పోటీ చేసి తిరిగి గెలవడంతో పాటు యువగళం పాదయాత్రతో కార్యకర్తలను, నేతలను ఏకం చేయడంలో లోకేశ్ సక్సెస్ అయిన తీరు కూడా పార్టీలో ఆయన ఎదుగుదలకు కారణమయిందని చెప్పాలి. అందుకే లోకేశ్ వెనక ఎవరు ఉన్నారన్నది పక్కన పెడితే ఆయన ఆలోచనలు, తీసుకునే నిర్ణయాలు, అందుబాటులో ఉండే సమయం వంటివి అదనపు బలాలుగా మారాయని చెప్పకతప్పదు.

పదవులు తెచ్చే వేదిక

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు బయటకు వస్తాయి. తెలుగుదేశం పార్టీ స్థాపించి దాదాపు నాలుగు వసంతాలు కావడంతో అక్కడ పుట్టి.. పెరిగిన రాజకీయ నేతలు తర్వాత మంచి స్థానంలోకి వెళ్లారు. కొందరు ముఖ్యమంత్రులు కాగా, మరికొందరు కీలకమైన మంత్రి పదవులను దక్కించుకున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి వచ్చి బయటకు వెళ్లిన వారు ఇతర పార్టీల్లో చేరి మంత్రులుగా చేరిన వారు అధికంగా కనిపించే వారు. కానీ ఇప్పుడు మాత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వాళ్లే మంత్రులు, ముఖ్యమంత్రులుగా అధికంగా ఉండటం కనిపిస్తుంది. టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్న వాళ్లు వివిధ కారణాలతో పార్టీ మారి ముఖ్యమంత్రులగానో, మంత్రులుగానో మారిపోయారు. తాజాగా మహానాడు కడపలో జరుగుతున్న సమయంలో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ హయాం నుంచి మహానాడు ప్రారంభమయింది. నాడు మహానాడులో పాల్గొని తర్వాత రాజకీయాల్లో ఉన్నత స్థాయికి వెళ్లిన వారు, అమాత్యపదవులు అందుకున్న వారు ఎందరో ఉన్నారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కువ మంది పొలిటీషియన్స్ తెలుగుదేశం పార్టీలో రాజకీయ ఓనమాలు దిద్ది తర్వాత ఎదిగి బుగ్గకార్లు ఎక్కిన వారు అనేక మంది ఉన్నారు. మహానాడులో ఇది చర్చనీయాంశంగా మారింది. అతెందుకు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత తెలంగాణకు ముఖ్యమంత్రులు అయిన ఇద్దరూ టీడీపీకి చెందిన వారే. కేసీఆర్, రేవంత్ రెడ్డి అక్కడి నుంచి వచ్చిన వారే. నాడు జరిగిన మహానాడులో వారు చేసిన ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందుకే నేటి తరం రాజకీయ నేతలకు మహానాడుతో విడదీయరాని బంధం ఉంది. నాడు మహానాడు వేదికపై ఉన్న రోజా, అవంతి శ్రీనివాస్, కొడాలి నాని, విడదల రజిని వంటి వారు వైసీపీ హయాంలో మంత్రులయ్యారు. ఇక కేసీఆర్ పదేళ్లు పాటు అధికారంలో ఉన్నప్పుడు కేబినెట్ లో ఉన్న వారిలో ఎక్కువ మంది టీడీపీ నుంచి వచ్చిన వారే. గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస యాదవ్ వంటి వారు మంత్రి పదవులు దక్కించుకున్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కేబినెట్ లోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క వంటి వారు కూడా టీడీపీ నుంచి ఓనమాలు నేర్చుకుని వచ్చిన వారే. అందుకే టీడీపీ ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో రాజకీయంగా ఎదిగేందుకు వేదికగా మారిందని చెప్పాలి.

# కడప గడపలో పట్టు కోసం ప్లాన్

**కడప :** పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నుంచి సామాన్య టీడీపీ కార్యకర్త వరకూ అందరికీ ఆమోదయోగ్యంగా నిలిచింది కడపలో మహానాడు నిర్వహణ. ఇదే వేడుకలో చిన్నబాబు లోకేష్ ను ప్రమోట్ చేస్తారని వార్తలు వస్తుండగా..మహానాడు వేదికను ఫిక్స్ చేసిన లోకేష్ పార్టీలో అందరి అభిమానాలు అందుకుంటున్నారు.తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు రంగం సిద్ధమైంది. కడప జిల్లాలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు మహానాడు నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కడప నగరం ఎటుచూసినా పసుపే కనిపిస్తోంది. 250 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మహానాడు నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయితే ఈసారి కడపలో మహానాడు నిర్వహణకు ఒక ప్రత్యేకత ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి కడపలో మహానాడును నిర్వహించడం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. అయితే ఈ ఆలోచన చేసింది మాత్రం ఒకే ఒకరు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీద ఉన్న తెలుగుదేశం పార్టీకి చిరస్మరణీయమైన గుర్తుగా ప్రత్యర్థి అడ్డాలో మహానాడును నిర్వహిద్దామని యువనేత నారా లోకేష్ ప్రతిపాదన చేశారు. రాయలసీమ.. అందునా వైఎస్ కుటుంబ అడ్డా కావడంతో ఎన్నెన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ నారా లోకేష్ ప్రతిపాదనకు జై కొట్టింది టీడీపీ హై కమాండ్. లోకేష్ ప్రతిపాదనకు పార్టీ శ్రేణుల నుంచి ఆత్మీయ స్వాగతం లభించింది. దాని ఫలితమే పసుపుమయమైన కడన నగరం. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నుంచి సామాన్య టీడీపీ కార్యకర్త వరకూ అందరికీ ఆమోదయోగ్యంగా నిలిచింది కడపలో మహానాడు నిర్వహణ. ఇదే వేడుకలో చిన్నబాబు లోకేష్ ను ప్రమోట్ చేస్తారని వార్తలు వస్తుండగా..మహానాడు వేదికను ఫిక్స్ చేసిన లోకేష్ పార్టీలో అందరి అభిమానాలు అందుకుంటున్నారు.నారా లోకేష్ ఒక నాయకుడే అని ఎద్దేవా చేసిన వారు ఉన్నారు. ఆయనకు అంత సీన్ లేదులే అని ఎగతాళి చేశారు. రాజకీయంగా పనికి రారంటూ ముద్ర వేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు .బాడీ షేమింగ్ పై మాట్లాడిన వారు ఉన్నారు. నారా లోకేష్ ను టార్గెట్ చేసుకోవడానికి వందలాది సోషల్ మీడియా సైన్యం.. అంతకు మించి నేతల గణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండేది. కానీ అన్నింటినీ అధిగమించారు. సవాళ్లను ఎదుర్కొన్నారు. తనను తాను నిరూపించుకున్నారు. సుదీర్ఘ కాలం పాదయాత్ర చేశారు. రాళ్లను పూలుగా మార్చుకొని నిలబడ్డారు. పోయిన చోటే వెతుక్కొని పోరాటం చేసి అనుకున్నది సాధించారు. అయితే 2014 నుంచి 2019 మధ్య లోకేష్ అలుపెరగకుండా శ్రమించారు. అన్నింటికీ మించి తెలుగుదేశం పార్టీని ఏకతాటిపైకి తేగలిగారు. పార్టీని కష్టకాలంలో తన పాదయాత్రతో నిలబెట్టారు. తండ్రి చంద్రబాబు అరెస్టుతో పార్టీని నిర్వీర్యం చేయాలన్న ప్రత్యర్థి అంచనాలను తారుమారు చేశారు. ఏకంగా ప్రత్యర్థి ఇలాకాలో టీడీపీ కూటమి విజయాన్ని శాసించారు. దానిని దశాబ్దాల కాలం సుస్థిరం చేసుకునేందుకే కడపలో మహానాడు నిర్వహించాలని ప్రతిపాదన చేశారు లోకేష్. దానికి పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు లభించడంతో రెట్టింపు ఉత్సాహంతో ఇప్పుడు కడపలో మహానాడు మూడు రోజుల పాటు జరగనుంది.రాయలసీమ అంటే వైఎస్సార్ కాంగ్రెస్.. వైఎస్సార్ కాంగ్రెస్ అంటే రాయలసీమ అన్నట్టు పరిస్థితి ఉండేది. అంతలా ఉండేది ప్రాంతీయ అభిమానం. 2014 ఎన్నికల్లో రాయలసీమలో వైఎస్సార్ కాంగ్రెస్ దే పైచేయి. టీడీపీ కంటే వైసీపీ ఎక్కువ స్థానాలు సాధించింది. 2019లో అయితే వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. కుప్పం నుంచి చంద్రబాబు, హిందూపురం నుంచి నందమూరి బాలక్రిష్ణ, ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్ మాత్రమే గెలిచారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో రాయలసీమపై ఫోకస్ పెంచారు లోకేష్. తన సుదీర్ఘ పాదయాత్రను కుప్పం నుంచి ప్రారంభించారు. దారిపొడవునా వైసీపీ ప్రభుత్వంతో పాటు శ్రేణుల నుంచి అభ్యంతరాలు, ప్రతిఘటనలు ఎదురైనా బలంగా నిలబడ్డారు. వివాద రహితంగా, గాంధేయవాదంతో తాను పాదయాత్రను పూర్తిచేశారు. ప్రజలతో మమేకమయ్యారు. పాదయాత్రకు ఎదురైన అడ్డంకులను ప్రజలకు కళ్లకు కట్టినట్టు చూపించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే రాయలసీమ స్వరూపమే మారిపోతుందని హామీ ఇచ్చారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో రాయలసీమకే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు.

## నా బలం, బలగం తెదేపా

-మొదటిపేజీ తరువాయి

చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. తప్పు చేసినవారి పట్ల చండశాసనుడిలా ఉంటానని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమకు ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని ఫైర్ అయ్యారు. రాయలసీమను ఎడారి కానివ్వమని, రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. అలాగే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు తెలిపారు.

**బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం..**

బనకచర్ల వరకు నీరు తేవాలన్నదే తమ లక్ష్యమన్నారు. నదుల అనుసంధానం పూర్తి చేస్తామని, నదీ జలాల వినియోగంలో ఏపీ చివరి రాష్ట్రమని, నదుల అనుసంధానంతో తెలంగాణకూ లాభమేనని చంద్రబాబు వివరించారు. ఈ అంశంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం జరగదని, సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే తప్పేంటి? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు వంటివి అని చంద్రబాబు పేర్కొన్నారు.

**చంద్రబాబు ప్రసంగంలో ముఖ్యాంశాలు..**

175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి.. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తాం
రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తాం
జాతీయ రహదారులకు రూ.1.2లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం
రాష్ట్రంలో 24వేల కిలోమీటర్ల మేర గ్రామాల్లో రోడ్లు వేశాం
రాబోయే రోజుల్లో ఉండేది ఒకే ఇజం.. అదే టూరిజం. పర్యాటకం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు
గండికోటలో ఏడాదిలో కృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేస్తాం
తల్లికి వందనం ఇచ్చి ఆడబిడ్డల రుణం తీర్చుకుంటా
ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
వంట గ్యాస్ డబ్బులు నాలుగు నెలలకోసారి ఖాతాల్లో జమ
రూ.9వేల కోట్లతో కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం. 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తాం
కడప స్టీల్ ప్లాంట్ ద్వారా 3వేల మందికి ఉపాధి అవకాశాలు

## అంతిమ లబ్ధిదారునికి నగదు ఎలా చేరవేశారు?

-మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించారు. ఇద్దరు ఈడీ అధికారులు ఏడు గంటల పాటు రాజ్ కెసిరెడ్డి ద్వారా మద్యం కుంభకోణం నగదు లావాదేవీలు రాబట్టారు. సుమారు 100 ప్రశ్నలు అడిగి స్టేట్ మెంట్ రికార్డ్ చేసినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో నెట్ వర్క్ ద్వారా కమీషన్ రూపంలో వసూలు చేసిన నగదు ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు? ఏ రంగాల్లో ఎంతెంత ఇన్వెస్ట్ చేశారు? ఎన్ని బ్యాంక్ ఖాతాలు వినియోగించారు? ఏ విధంగా నగదును అక్రమ రవాణా చేశారు? మద్యం కుంభకోణంలో వచ్చిన నగదుతో ఎక్కడెక్కడ ఆస్తులు కొనుగోలు చేశారు? అంతిమ లబ్ధిదారునికి నగదును ఎలా చేరవేశారు? అనే విషయాలకు సంబంధించి ప్రశ్నలను సంధించి రాజ్ కెసిరెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మద్యం స్కామ్‌లో జరిగిన అక్రమ లావాదేవీలపై మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం ఈడీ కేసు నమోదు చేసింది.

## తూర్పుగోదావరి జనసేనకు ఇచ్చేశారా...

**రాజమండ్రి :** తూర్పుగోదావరి జిల్లా కాపు సామాజికవర్గం నేతలు టీడీపీలో ఉంటే వారికి భవిష్యత్ లోనూ పదవులు కష్టమేనా? అంటే అవుననే అనిపిస్తుంది. ఎందుకంటే తూర్పు గోదావరి జిల్లాలో కాపు సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేతలకు ఈసారి కేబినెట్ లో స్థానం దక్కలేదు. కాపులు అంటే జనసేన అని ముద్రపడిపోయింది. దీంతో గత కొన్ని దశాబ్దాలుగా టీడీపీ కోసం పనిచేస్తున్న కాపు నేతలు ఈసారి పదవులు లేకుండా పోవడానికి జనసేన కారణమని చెప్పక తప్పదు. ఎందుకంటే మంత్రివర్గం కూర్పులో కాపు సామాజికవర్గానికి చెందిన ముగ్గురికి పదవులు లభించాయి. అందులో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నిమ్మల రామానాయుడు, నెల్లూరుకు చెందిన నారాయణ, శ్రీకాకుళం జిల్లాకు చెందిన అచ్చెన్నాయుడులకు మాత్రమే దక్కాయి. వాసంశెట్టి సుభాష్ కు లభించినా శెట్టి బలిజ కావడంతో కాపులు పరిగణనలోకి తీసుకోరు తూర్పు గోదావరి జిల్లా టీడీపీలో సీనియర్ నేతలు లేరంటే లేరని కాదు. చాలా మంది ఉన్నారు. నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, వేగేళ్ల జోగేశ్వరరావు వంటి వారు ఉన్నప్పటికీ వారికి మంత్రి పదవులు దక్కలేదు. జనసేనకు చెందిన పవన్ కల్యాణ్, కందుల దుర్గేష్ వంటి వారికి పదవులు లభించడంతో ఇక టీడీపీలో కాపు సామాజికవర్గానికి చెందిన నేతలకు మంత్రి పదవులు ఇవ్వలేకపోయారు. ఇక నామినేటెడ్ పదవుల విషయంలోనూ తూర్పు గోదావరి జిల్లాలో జనసేనలో ఉన్న కాపు నేతలకే ప్రాధాన్యత దక్కుతుండటంతో కొంత టీడీపీ నేతల్లో అసహనం వ్యక్తమవుతుంది. టీడీపీలో కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం తమకు పదవులు రావని నేతలు డిసైడ్ అయ్యారు. ఒకరకంగా చెప్పాలంటే తూర్పు గోదావరి జిల్లాను జనసేనకు రాసిచ్చినట్లే కనపడుతుందని ఒక టీడీపీ సీనియర్ నేత వ్యాఖ్యానించారంటే పరిస్థితికి అద్దం పడుతుంది. పవన్ కల్యాణ్ సూచించిన వారికే తూర్పు గోదావరి జిల్లాలో నామినేటెడ్ పదవుల నుంచి అన్ని రకాల పదవులు లభిస్తుండటంతో ఇక అటు వైపు చూడటం కూడా వృధా అని నేతలు భావించే పరిస్థితికి వచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు కూడా తూర్పు గోదావరి జిల్లాలో ప్రభావితం చేయగలనేత పవన్ కల్యాణ్ అని భావించి జనసేనకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లాలోని టీడీపీ నేతలు సైకిల్ ఎక్కి రాజకీయంగా ప్రయాణించడం కంటే గాజు గ్లాసు పట్టుకోవడం మంచిదన్న నిర్ణయానికి వచ్చారు. ఒకప్పుడు కంచుకోటగా... తూర్పు గోదావరి జిల్లా అంటే ఒకప్పుడు టీడీపీకి కంచుకోట. బలమైన ఓటు బ్యాంకు కూడా ఉంది. కేవలం కాపు సామాజికవర్గమే కాకుండా ఆ జిల్లాలో ఉన్న బీసీలతో పాటు మిగిలిన సామాజికవర్గం నుంచి కూడా ఎన్టీఆర్ హయాం నుంచి టీడీపీకి అండగా నిలిచింది. అలాంటి చోట గత ఏడాది కాలం నుంచి టీడీపీ నేతల్లోనూ క్యాడర్ లోనూ నిరాశ నిస్పృహలు అలుముకున్నాయి. కొందరు నేతలు బహిరంగంగానే బయటపడుతున్నప్పటికీ మరికొందరు మాత్రం లోలోపల మదనపడుతున్నారు. అధికారంలో ఉండేందుకు ఇంకా నాలుగేళ్లు సమయం ఉండటంతో వేచి చూద్దామని ధోరణిలో మరికొందరు నేతలున్నారు. అందుకే తమ రాజకీయ భవిష్యత్ ను గోదారిలో కలపవద్దంటూ పార్టీ నేతలు అధినాయకత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

## టీడీపీ టచ్‌లోకి మరో ఎంపీ

**విజయవాడ :** వైసీపీ నుంచి ఒక్కొక్క నేత పార్టీని వీడి వెళ్లిపోతున్నారు. ముఖ్యమైన నేతలు ఇప్పటికే పార్టీని వదిలివెళ్లిపోవడంతో ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ఆ ప్రభావం పడిందనే చెప్పాలి. అదే సమయంలో జగన్ వ్యవహార శైలిని నచ్చని మరికొందరు కూడా పార్టీని వీడి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. త్వరలోనే ఒక ముఖ్యనేత కీలక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన నేత పార్టీకి త్వరలోనే గుడ్ బై చెప్పనున్నారని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. టీడీపీ నేతల ప్రలోభాల వల్ల కావచ్చు. లేదా జగన్ వ్యవహార శైలి ఇక మారదని భావించి పార్టీని వీడటమే మంచిదన్న నిర్ణయానికి ఆయన వచ్చినట్లు తెలిసింది. వైసీపీని ఇప్పటికే మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసులురెడ్డి, అవంతి శ్రీనివాస్ లతో పాటు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య కూడా పార్టీని వీడారు. దీంతో పాటు విజయసాయిరెడ్డి కూడా పార్టీకి రాజీనామా చేసి రాజకీయాలకు ప్రస్తుతం దూరంగా ఉంటున్నారు. ఇక ఇదే సమయంలో మోపిదేవి వెంకటరమణ నమ్మకమైన నేతగా ఉన్న ఆయన కూడా పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ సభ్యులు నలుగురు రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇక ఎవరూ రాజీనామా చేసే అవకాశం లేదని చెబుతున్నారు. కానీ వైసీపీ హయాంలో కీలకంగా వ్యవహరించిన వారిపై వరస కేసులు నమోదు అవుతుండటంతో పార్టీని వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. జగన్ ను మానసికంగా దెబ్బకొట్టాలంటే వైసీపీ నుంచి అవసరం లేకపోయినా పార్టీలో తీసుకునేందుకు టీడీపీ సిద్ధమయింది. ఇందులో భాగంగా మరొక రాజ్యసభ సభ్యుడికి గాలం వేసినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజ్యసభ పదవి పొందిన వారిలో ఒకరితో టీడీపీ నేతలు టచ్ లోకి వెళ్లారని చెబుతున్నారు. ప్రస్తుతం వైసీపీలో ఏడుగురు రాజ్యసభ సభ్యులున్నారు. వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరంజన్ రెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వానీలు ఉన్నారు. వీరిలో వైవీసుబ్బారెడ్డి జగన్ కు బాబాయి కావడంతో ఆయన బయటకు వెవెళ్లే అవకాశంలేదు. ఆయనకు జగన్ కీలక బాధ్యతలను పార్టీలో అప్పగించే అవకాశాలున్నాయి. ఒక పిల్లి సుభాష్ చంద్రబోస్ జగన్ కు నమ్మకంగా ఉంటున్నారు.

## సంపాదకీయం

# ముందే రగిలిన ఎన్నికల వేడి

బీహార్ 18వ శాసనసభకు వచ్చే అక్టోబర్ –నవంబర్‌లో జరిగే ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సమాయత్తమై అప్పుడే రణభేరి మ్రోగించాయి. భారత్‌లో 13.1 కోట్ల జనాభాతో రెండో పెద్ద రాష్ట్రంగా ఉన్న బీహార్‌లో సామాజిక న్యాయం, కులాల ప్రభావం అధికం. ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాద స్థావరాల విధ్వంసానికి దాడులు జరిపిన తర్వాత నేరుగా బీహార్‌కు వచ్చి మధుబని బహిరంగసభలో ప్రసంగించారు. మళ్ళీ ఈ నెల 29–, 30వ తేదీలలో బీహార్‌లో పర్యటించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నారు. దీనిని శాసనసభ ఎన్నికలకు ప్రధాని మోడీ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్న సంగతి స్పష్టమవుతోంది. ఆర్‌జెడి అధినేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ కూడా శాసనసభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సంప్రదాయంగా మద్దతు ఇచ్చే యాదవ, ముస్లిం వర్గాలనేగాక మహిళలు, వ్యాపారులు, అత్యంత వెనుకబడిన వర్గాలను మహా కూటమి వైపు ఆకట్టుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల పాట్నాలో ఆర్‌జెడి ఇబిసి విభాగం ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తూ నితీశ్ కుమార్ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ పాలనలో అత్యంత వెనుకబడిన కులాల వారెవరూ బాగుపడలేదని, బాగుపపడింది కుటుంబమేనని నిప్పులు చెరిగారు. ఇబిసిలు బాగుపడాలి అంటే మహాకూటమిని అధికారంలోకి తెచ్చి తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని వక్తలు పిలుపు ఇచ్చా రు. ఇబిసిలకు భద్రత, గౌరవం, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, నేరాల నుండి, నేరస్థుల నుండి రక్షణ కల్పిస్తామని, అవమా నించిన వారిని కఠినంగా శిక్షిస్తామని తేజస్వి హామీ ఇచ్చారు. తన తండ్రి లాలూప్రసాద్ యాదవ్ ఆటవిక పాలన సాగించారని, శాంతి భద్రతలు లేవనే విమర్శలను తిప్పికొడుతూ సామాజిక న్యాయం జరిగింది ఆర్‌జెడి పాలనలోనేనని తేజస్వి గుర్తుచేశారు. ఆర్‌జెడికి దూరంగా ఉన్న అగ్రవర్ణాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఏప్రిల్ నెలాఖరున పాట్నాలో వైశ్యుల భారీ ర్యాలీ నిర్వహించారు. 16వ శతాబ్దినాటి వైశ్య ప్రముఖనేత భామాషా జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించి తేజస్వి వైశ్యులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. వైశ్యులు ఎంతో పరిశ్రమించి ఎన్నో సంస్థలు స్థాపించి వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బీహార్ పురోభివృద్ధికి తోడ్పడుతున్నారని తేజస్వి కొనియాడారు. 2022 ఆగస్టు నుండి 2024 ఆగస్టు వరకు తాను బీహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రూ. 50 వేల కోట్ల కొత్త పెట్టుబడులు తెచ్చి లక్షలాది ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని తేజస్వి గుర్తు చేశారు. 2020 శాసన సభ ఎన్నికల్లో హెూరాహెూరీగా తలపడినా బిసిలు అధికంగా ఉన్న 15 స్థానాలను ఆర్‌జెడి కోల్పోయింది. అందుకే సంప్రదాయ ఓటర్లు గాక ఇతర సామాజిక వర్గాల మద్దతును కూడగట్టుకుంటేనే విజయం సాధ్యమనే వాస్తవాన్ని గుర్తించి తేజస్వి ఇబిసిలు, అగ్రవర్ణాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల ఆర్‌జెడికి ఓటు బ్యాంకుగా ఉన్న యాదవ ముస్లిం వర్గాల్లో అసంతృప్తి రేగుతుందేమో ననే ఆందోళన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అదీగాక తేజస్వి మొదట మహాకూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్ తదితర పార్టీల మధ్య ఈ అంశాలపైనేగాక సీట్ల పంపిణీలో ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంది. బీహార్‌లో అంత బలం లేని కాంగ్రెస్ పార్టీ పట్టుపట్టి 70 స్థానాలు తీసుకుని వాటిలో కేవలం 19 స్థానాల్లో గెలుపొందిన ది. కాగా సిపిఎంఎల్ పార్టీ 19 స్థానాల్లో పోటీచేసి 12 స్థానాలు గెలిచి సత్తా చాటింది. ఒకప్పుడు బీహార్‌లో గణనీయంగా బలం కలిగిన సిపిఐ ప్రాభవం కోల్పోయినా 2 స్థానాలు, సిపిఎం 2 స్థానాలు, ఒక స్వతంత్రుడు గెలిచారు. గత ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమిలో ఉండి 13 స్థానాలకు పోటీ చేసిన వికాస్ శీలు ఇన్ సాన పార్టీ ఈసారి మహా కూటమిలో చేరినందున ఆ పార్టీకి నాలుగైదు స్థానాలు అయినా ఇవ్వక తప్పదు. కాంగ్రెస్ పోటీ చేసే స్థానాలను 50కి తగ్గించు కోవాలని ఒప్పించడం తేజస్వికి సవాలే. 2020 ఎన్నికలలో బిజెపి, జెడియు పార్టీలు ఎన్‌డిఎగా పోటీ చేసి 125 స్థానాలు గెలిచి మళ్ళీ నితీష్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మహా కూటమి 110 స్థానాలు గెలవగా అందులో 144 స్థానాలకు పోటీ చేసిన ఆర్‌జెడి 75 స్థానాలు గెలిచి తేజస్వి ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఎన్‌డిఎకు 37.26 శాతం ఓట్లు రాగా, మహా కూటమికి 37.23 శాతం ఓటు అంటే కేవలం 0.3 మాత్రమే తక్కువగా వచ్చాయి. బిజెపికి 19.46 శాతం, మజ్లిస్ పార్టీ ఉత్తర బీహార్ 'సీమాంచల్ ప్రాంతంలో పోటీ చేసి 5 స్థానాలు గెలిచి మహా కూటమిని దెబ్బతీసి ఎన్‌డిఎ గెలిచేలా చేసింది చిరాగ్ పా స్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ సొంతంగా 54 స్థానాల్లో బరిలోకి దిగి 25 స్థానాల్లో జెడియు గెలుపును దెబ్బతీసింది. జెడియును తగ్గించడానికి ఇది కమలనాథులు పన్నిన కుతంత్రం అనే విమర్శలు గమనార్హం. అందుకే జెడియు స్థానాలు 43కు తగ్గాయి. ఇన్నాళ్లూ దూరంగా ఉన్న నితీశ్ కుమారుడు నిశాంత్ ఇప్పుడు తన తండ్రికి ముఖ్యమంత్రిగా మరో అవకాశం ఇవ్వాలని మోడీని కోరుతున్నారు. ఈసారి గెలిస్తే బిజెపికే ముఖ్యమంత్రి పదవి అని కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. నితీశ్ కుమార్‌కు కేంద్రంలో పదవి ఇచ్చి బిజెపి నేతకు సిఎం పదవి ఇస్తారని అంటున్నారు. అది నిజం కాకపోతే 35 యేళ్ళ తేజస్వి కి, 73 యేళ్ల నితీశ్ కు పోటీ జరిగితే బీహార్ ప్రజలు ఎవరిని గెలిపిస్తారు అనేది ఆసక్తికరంగా ఉంది. బీహార్ సామాజిక స్వరూపాన్ని పరిశీలిస్తే అగ్రవర్ణాలు 16 శాతం కాగా, బిసిలు 27 శాతం, అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతం, దళితులు దాదాపు 20 శాతం, ముస్లింలు 17 శాతం, యాదవ్‌లు 14 శాతం ఉన్నారు. బీహార్‌లో నెలకు 6 వేల కంటే ఆదాయం గలవారు 34 శాతం ఉన్నారు. చంద్రగుప్తుడు, అశోకుడు యేలిన మౌర్యసామ్రాజ్య వైభవం, గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు వంటి మహాత్ములు జన్మించిన పుణ్యభూమి, ఒకప్పుడు నలందా వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు యెంతో వైభవంగా విల'సిల్లిన' చారిత్రక భూమి స్వాతంత్ర్యం లభించి 77 ఏళ్లు గడిచినా ఇంకా వెనుకబడి ఉండటం విచారకరం. అపార మానవ వనరుల వినియోగానికి కులమత ,ప్రాంతీయ ధోరణులు లేకుండా అభివృద్ధే ఏకోన్ముఖంగా. నడిపే దక్షత గల నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం.

# ఆహారపు అలవాట్లపై అవగాహన ఏదీ?



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. ప్రతి ఒక్కరూ వారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారు. మనిషి బతకడానికి తిండి అత్యవసరం. అయితే తిన్న తిండి జీర్ణం కావడం అతి ముఖ్యం. అందుకే ఎలాంటి ఆహారం తినాలి? ఎంత తినాలి? అదెంత శుభ్రంగా ఉండాలి? ఉప్పు, కారం వంటి వాటితో పాటు ఎంత మోతాదులో ఆహారం తీసుకోవాలి? అనే అంశాలపై కనీస అవగాహన ఉండి తీరాలి. ఆరోగ్యానికి ఆహారమే పునాది. రోజును ఆరోగ్యకరమైన అల్పాహారంతో ప్రారంభించాలి. చాలావరకు జబ్బులకు గతి తప్పిన ఆహార అలవాట్లే కారణం. భోజనం చేసేటప్పుడు ప్రశాంతంగా ఉండాలి. భోజనం మీదే దృష్టి పెట్టి, రుచిని ఆస్వాదిస్తూ తినాలి. బాగా నములుతూ, నెమ్మదిగా తినాలి. పూర్తిగా నమలి తింటే ఆహారం బాగా జీర్ణమై, పోషకాలు సరిగా ఒంట పడతాయి. ఆహారంలో ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు అన్నీ సమతులంగా ఉండేలా చూసుకోవాలి. రోజుకు 400 గ్రాముల పండ్లు, కూరగాయలు తినాలన్నది ప్రపంచ ఆరోగ్యసంస్థ సిఫారసు. వీటిల్లో 150 గ్రాముల పండ్లు, 250 గ్రాములు కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. మనిషి ఆరోగ్యం జీర్ణ వ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. కొవ్వు పదార్థాలు కాకుండా, ఎక్కువగా పీచు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలి. తద్వారా జీర్ణ క్రియ సమస్యలు మటుమాయం అవుతాయి. గుండె, ఎముకల ఆరోగ్యం, శరీరంలోని మిగిలిన భాగాల ఆరోగ్యాన్ని కాపాడు కోవడం వెనుక జీర్ణ వ్యవస్థ పనితీరు చాలా ముఖ్యం. ఆరోగ్యం మన చేతుల్లో ఉండాలంటే , జీర్ణవ్యవస్థలో ప్రధానమైన కాలేయం ను జాగ్రత్త గా కాపాడు కోవాలి. జీర్ణ వ్యవస్థలో వచ్చే మార్పుల ద్వారా

గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సమస్యల వల్ల గుండె మంట, కడుపు నొప్పి, అతిసారం, కడుపు ఉబ్బరం, వికారం, వాంతులు కలిగే అవకాశం ఉంటుంది. చిరు తిండ్లు, ఘాటైన ఆహారం అధిక కెఫిన్, పంచదార సేవనం, తదితర అనారోగ్యకరమైన ఆహారం వల్ల ఉదర నాళంలో సమస్యలు వస్తాయి. అధిక కొవ్వుతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల పేగుల గీతలలో మార్పులు కలిగించి ఉదర నాళంలో కణితులు ఏర్పడే అవకాశం కలుగుతుంది. ఎక్కువగా పీచు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల, ఐబిడి, హెమరాయి, మలబద్ధం కలిగిన వ్యాధులను నివారించ వీలు కలుగుతుంది. తీసుకునే ఆహారంలో సరిపడా ప్రొటీన్ ఉండేలా, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. జీర్ణ వ్యవస్థ ప్రక్రియను తగ్గించే అధిక కొవ్వు కలిగిన ఆహారాన్ని పరిమితం చేసుకోవాలి. వంటకాల్లో ఆలీవ్ ఆయిల్ను వినియోగించడం చేయాలి. ఆహారం జీర్ణం కావడానికి సమయం ప్రకారం ఆహారాన్ని తీసుకోవడం అతి ముఖ్యం. పసిరకలు, పాంక్రియాస్ సమస్యలతో పాటు మలబద్ధకం, మలంలో రక్తం రావడం, కొలన్ క్యాన్సర్ వంటి సమస్యలు, జీర్ణ సంబంధిత ఇబ్బందులు తరుచూ వస్తుంటాయి. పొగ తాగడం, మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలి. నిరంతర ఒత్తిడి వల్ల కూడా అల్సర్ రావడానికి అవకాశాలు ఉంటాయి. మామూలుగా త్రేన్పులు వచ్చినా, అపాన వాయువులు ఎక్కువగా వచ్చినా గ్యాస్ట్రిక్ సమస్య ఏర్పడిందని అనుకోవడం, అలా ప్రపంచంలో గ్యాస్ట్రిక్ నివారణకు ఏటా రూ లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నారు. దోసకాయలు, పుచ్చకాయ, మామిడి మొదలైన పండ్లలో నీరు ఉంటుంది. ఈ పండ్లు అవయవాలను, జీర్ణ వ్యవస్థను శుభ్రపరచ డానికి సహాయ పడతాయి. ఆహారంలో వీలైనంత ఎక్కువ తాజా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు ఉండాలి. సమతుల్య భోజనం తినడానికి ప్రయత్నించాలి. రుచిగా ఉందని అతిగా తినకుండా చూసుకోవాలి. గింజలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. చిరుతిండి, కృత్రిమ మధుర పదార్థాలు, రంగులు లేదా అధిక చక్కెరను కలిగి ఉన్న అధిక ప్రాసెస్ చేసిన ఆహారాలను నివారించాలి. మానసిక ఒత్తిడి... గుండె సమస్య నుండి జీర్ణ సమస్యల వరకు అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఒత్తిడి స్థాయిల క్రమబద్ధీకణకు వ్యాయామం, ధ్యానం, యోగా, ఇష్టపడేదాన్ని చేయడం, శరీరంపై ఒత్తిడి వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను తగ్గించడంలో సహాయపడతాయి.

# హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రగామి పృథ్వీరాజ్

పృథ్వీరాజ్ కపూర్ భారతీయ థియేటర్ కు ఆద్యుడు. హిందీ సినీ పరిశ్రమలో పేరొందిన నటుడు. కపూర్ వంశ పితామహుడు, ఆయనకు సంబంధించి ఐదు తరాలు హిందీ సినిమా రంగం (బాలీవుడ్) లో నటించడం విశేషం. పృథ్వీరాజ్ 1906, నవంబరు 3న పాకిస్తాన్ లోని లయాల్‌పూర్ వద్ద (ఇప్పుడు ఫైసలాబాద్) ఉన్న సముంద్రీలో మధ్య తరగతి, హిందూ ఖత్రి కుటుంబంలో జన్మించాడు. పృథ్వీరాజ్ పంజాబీ, హిందీ భాషలు మాట్లాడేవాడు. కపూర్ కుటుంబం పంజాబీ హిందూ మూలానికి చెందిన కుటుంబం. పృథ్వీరాజ్ కపూర్ ఈ కుటుంబం నుంచి మొట్టమొదటి సినిమా నటుడు. పాకిస్థానీ పంజాబ్ లోని సముంద్రి పట్టణంలో 1906లో జన్మించారు పృథ్వీరాజ్. ఆయన తండ్రి బసవేశ్వరనాథ్ కపూర్ పేష్వార్ లో భారత ఇంపీరియల్ పోలీస్ శాఖలో పోలీసు అధికారిగా పనిచేశాడు. పృథ్వీరాజ్ తాత సముంద్రి పట్టణానికి తహశీల్దారుగా వ్యవహరించేవారు. తన స్వస్థలమైన లిల్లాపూర్, పెషావర్లలో థియేటర్ ఆర్టిస్ట్ గా తన నటనా వృత్తిని ప్రారంభించాడు. 1928 లో, పృథ్వీరాజ్ తన అత్త నుండి అరువు తెచ్చుకున్న కొంత డబ్బుతో బొంబాయికి (ఇప్పుడు ముంబై) వెళ్లి ఇంపీరియల్ ఫిల్మ్ కంపెనీలో చేరాడు. సంస్థలో సినిమాల్లో చిన్న పాత్రలు చేయడం ప్రారంభించాడు. 1929 లో కపూర్ తన మూడవ చిత్రం సినిమా గర్ల్ లో మొదటి ప్రధాన పాత్రను పొందాడు. దో ధారి తల్వార్ , షేర్–ఎ–అరా బి మరియు ప్రిన్స్ విజయ కుమార్ వంటి తొమ్మిది నిశ్శబ్ద చిత్రాలలో పృథ్వీరాజ్ నటించాడు. 1931 లో, భారత దేశంలో మొట్టమొదటి టాకీ, "ఆలం అరా" విడుదలైంది. ఆ చారిత్రక చిత్రంలో కపూర్ సహాయక పాత్ర పోషించాడు. ప్రఖ్యాత థియేటర్ నటుడిగా, పృథ్వీరాజ్ బ్రిటిష్ ప్లేహౌస్ అయిన గ్రాంట్ ఆండర్సన్ థియేటర్ కంపెనీలో చేరాడు. ఆయన చేరిన వెంటనే కంపెనీ ఇంగ్లాండ్ కు మారింది. 1946 లో, పృథ్వీరాజ్ కపూర్ పృథ్వీ థియేటర్స్ అనే థియేటర్ సంస్థను స్థాపించాడు, పృథ్వీరాజ్ పృథ్వీ థియేటర్లలో పెట్టుబడులు పెట్టాడు, ఇది భారతదేశం అంతటా చిరస్మరణీయమైన ప్రదర్శనలను అందించింది. ఆ నాటకాలు అత్యంత ప్రభావవంతమైనవి. భారత స్వాతంత్ర్య ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడానికి యువతను ప్రేరేపించాయి. 16 సంవత్సరాల కాలంలో థియేటర్ 2,662 ప్రదర్శనలను ప్రదర్శించింది. ఇందులో పృథ్వీరాజ్ ప్రధాన నటుడిగా నటించాడు. 1996 లో, థియేటర్ యొక్క గోల్డెన్ జూబ్లీలో, ఇండియన్ పోస్ట్ రెండు రూపాయల పోస్టల్ స్టాంప్‌ను జారీ చేసింది. భారతీయ సినిమా 100 సంవత్సరాల సందర్భంగా, మరొక తపాలా బిళ్ళను ఇండియా పోస్ట్ 3 మే 2013 న విడుదల చేసింది. ఆయన ప్రసిద్ధ నాటకాల్లో ఒకటైన ఒక ముస్లిం మరియు హిందూ స్నేహితుడి కథ, 13 ఏప్రిల్ 1947 న ప్రారంభమైన "పఠాన్" నాటకం. అది ముంబైలో దాదాపు 600 సార్లు వేదికపై ప్రదర్శించ బడింది. 1950 దశాబ్దం చివరి నాటికి, ట్రావెలింగ్ థియేటర్ యుగం, సినిమా ప్రభావ కారణంగా అంతిమ దశకు చేరుకుంది. క్రమంగా పృథ్వీ థియేటర్ కార్యకలాపాలను నిలిపి వేసాడు. తన సొంత కుమారులతో సహా చిత్ర నిర్మాతల నుండి అప్పుడప్పుడు ఆఫర్లను అంగీకరించాడు. తన కుమారుడు రాజ్ కపూర్ తో కలిసి 1951 చిత్రం అవారాలో కనిపించాడు. తరువాత, పృథ్వీ థియేటర్ ఇండియన్ షేక్స్పియర్ థియేటర్ సంస్థ "షేక్స్పియెర్నా" తో విలీనం అయ్యింది. సంస్థ 5 నవంబర్ 1978 న ముంబైలో పృథ్వీ థియేటర్ ప్రారంభోత్సవంతో శాశ్వత గృహాన్ని పొందింది. ఆయన చిత్రాలలో ఒకటి, కల్ ఆజ్ అవుర్ కల్ , కపూర్ కుటుంబానికి చెందిన మూడు తరాలు – కుమారుడు రాజ్ కపూర్, మనవడు రణధీర్ కపూర్ మరియు పృథ్వీరాజ్. పృథ్వీరాజ్ తండ్రి, దేవాన్ బాషేశ్వర్నాథ్ కపూర్ కూడా రాజ్ కపూర్ చిత్రం అవారాలో అతిథి పాత్రలో నటించారు.పృథ్వీరాజ్ ముగ్గురు కుమారులు రాజ్ కపూర్, షమ్మీ కపూర్, శశి కపూర్ లు గొప్ప నటులే. భారతీయ సినిమా చరిత్రలో రాజ్ కపూర్ ను "ది గ్రేటెస్ట్ షోమాన్"గా అభివర్ణిస్తారు. రాజ్ కపూర్ బాలీవుడ్ లో ప్రసిద్ధ నటుడే గాక, నిర్మాత, దర్శకునిగా కూడా మంచి కృషి చేశాడు. రాజ్ కపూర్ కుమారులు రణధీర్ కపూర్, రిషి కపూర్ లు బాలీవుడ్ లో మంచి నటులుగా గుర్తింపు తెచ్చుకోగా, చిన్న కుమారుడు రాజీవ్ కపూర్ మాత్రం అంతగా రాణించలేదు. శశి కపూర్ కుమార్తె సంజన కపూర్ కూడా నటిగా మంచి గుర్తింపే తెచ్చుకున్నది. కానీ ఆమె చాలా తక్కువ సినిమాల్లో నటించింది. రణధీర్ కపూర్ నటి బబితాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు కరిష్మా కపూర్, కరీనా కపూర్. ఇద్దరు బాలీవుడ్ లో బాగా రాణించినవారే. కరీనా మాత్రం ఇప్పటికి టాప్ హీరోయిన్ గా కొనసాగుతున్నది. రిషి కపూర్ నటి నీతూ సింగ్ ను వివాహం చేసుకున్నాడు. రణబీర్ కపూర్ వీరి కుమారుడే. బాలీవుడ్ లో అగ్ర కథానాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందాడు రణబీర్.రాజకపూర్ కూతురు రితుకపూర్, రంజన్ నందల కుమారుడు నిఖిల్ నంద– అమితాబ్ బచ్చన్, జయ బచ్చన్ ల కుమార్తె శ్వేత బచ్చన్ ను వివాహం చేసుకున్నాడు. అలా కపూర్ కుటుంబం భారత దేశంలో ఐదు తరాల సినీ కళాకారులను కలిగి ఉన్న ఏకైక కుటుంబంగా మిగిలి పోయింది.. ఆలం ఆరా (1931) (భారత మొదటి టాకీ సినిమా)బీ విద్యాపతి (1937)బీ సికందర్ (1941)బీ ఆవారా (1951)బీ ఆనంద్ మఠ్ (1952)బీ పర్దేశీ (1957)బీ మొఘల్ ఎ ఆజం (1960) (అక్బర్ చక్రవర్తి పాత్ర)బీ జిందగీ (1964)బీ ధాకూ మంగళ్.సింగ్ (1966)బీ హీర్ రాంఝూ (1970)బీ కల్ ఆజ్ ఔర్ కల్ (1971)బీ సాక్షాత్కార – (కన్నడ) (1971)బీ తదితరాల్లో భిన్నమైన పాత్రలలో ప్రతిభ కనబరిచిన నటునిగా గుర్తింపు పొందాడు. ఆయన పంజాబీ చిత్రాలలో నానక్ దుఖియా సబ్ సంసార్ (1970) మరియు మేలే మిత్రాన్ దే (1972) లలో కూడా నటించాడు. మొఘల్ ఎ ఆజం (1960)లో అక్బర్ పాత్ర మరువ లేనిది. 1954 లో ఆయనకు సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ , మరియు 1969 లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డులను ప్రదానం చేసింది. ఎనిమిదేళ్ల పాటు నామినేటెడ్ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగాడు. 1972 మే 29న (వయసు 70) మరణించాడు. పృథ్వీరాజ్ కు కుమారులు షంషేర్ రాజ్ (షమ్మీ) మరియు బల్బీర్ రాజ్ (శశి) (వారు ప్రసిద్ధ నటులు, చిత్ర నిర్మాతలుగా మారారు), కుమార్తె ఉర్మిలా సియాల్. ఆయన 1949%–% రాష్ట్రపతి మెడల్‌బీ 1954%–% సంగీత నాటక అకాడమీబీ ఫెలోషిప్. (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1956– సంగీత నాటక అకాడమీ అవార్డు (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1969%–% భారత ప్రభుత్వం నుండి పద్మభూషణ్ అవార్డులను అందు కున్నారు. ఆయనకు మరణానంతరం 1971 సంవత్సరానికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది.

# పర్వతారోహణకు పెరుగుతున్న ఆదరణ

1953 న్యూజీలాండ్కు చెందిన 'సర్ ఎడ్మండ్ హిల్లరీ', నేపాల్కు చెందిన 'టెన్సింగ్ నారే షెర్పా' ద్వయం తొలిసారి అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ పర్వాతాన్ని అధిరోహించి పర్వతారోహణ క్రీడా ప్రపంచ చరిత్రలో రికార్డు సృష్టించారు. 2008లో ప్రఖ్యాత పర్వతారోహకులు ఎడ్మండ్ హిల్లరీ తుది శ్వాస విడిచిన వేళ ఈ చారిత్రాత్మక ఘటనకు గుర్తుగా 29 మే 2008 నుంచి నేపాల్ ప్రభుత్వం 'అంతర్జాతీయ ఎత్తైన ఎవరెస్టు పర్వతం సముద్ర మట్టానికి 8,848, 86 మీటర్ల (29,031.7 " అడుగులు) ఎత్తున ఉన్నది. మౌంట్ ఎవరెస్టు పర్వతాన్ని నేపాలీలు 'సగరమతా' అని అలాగే టిబెటన్లు 'చోమోలున్గమా' పర్వతమని పిలుస్తారు. 1830– 43 శ్రీ మధ్య తొలిసారి సర్వే చేసిన భారత సర్వేయర్ జనరల్ 'సర్ జార్జ్ ఎవరెస్ట్' ఈ పర్వతాన్ని గుర్తించారు. వారి స్మారకార్థం ఈ పర్వతానికి 'ఎవరెస్ట్' అని నామకరణం చేశారు. అంతర్జాతీయ ఎవరెస్ట్ దినం వేదికగా పర్వతారోహకులు, ఔత్సాహిక పర్యాటక సంస్థలు పర్వతారోహణ క్రీడ పట్ల అవగాహన కల్పిస్తూ సదస్సులు, కార్యశాలలు ప్రదర్శనలు, ఆసక్తికర పోటీలు నిర్వహిస్తారు. హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్' సబ్–రేంజ్లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా–నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణలో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ ప్రమాదాలు, అల్టిట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉ 1 ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ంటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సిజన్ బాటిల్ వెంట ఉ న్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రోస్ట్‌బైట్), అల్పోష్ణస్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది. నేటి వరకు 4,042 మంది పర్వతారోహకులు ఎవరెస్టు అధిరోహించగా, అందులో 635 మంది మహిళలు కూడా ఉన్నారు. పర్వతారోహణకు అనేక మాసాల శిక్షణ, తయారీ మరియు సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించుటకు దాదాపు 65,000 డాలర్ల రుసుము, ఖరీదైన పరికరాలు అవసరం అవుతాయి. ఎవరెస్ట్ పర్వతాన్ని అత్యధికంగా 21 సార్లు అధికోహించిన రికార్డును 'అపా షెర్పా' మరియు 'పుర్బా షెర్పా'లు దక్కించుకున్నారు. ప్రతి ఏటా మే, సెప్టెంబర్ మాసాలు ఎవరెస్టు ఎక్కడానికి అనువైన సీజన్లుగా గుర్తించారు. పర్వతారోహకులకు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వరకు 19 రోజులు, అక్కడి నుండి ఎవరెస్ట్ శిఖరాగ్రానికి దాదాపు 40 రోజుల సమయం పడుతుంది. ప్రతి ఏటా దాదాపు 800 మంది ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహిస్తున్నారు. ఎన్ని అవాంతరాలు, ప్రతికూలతలు ఎదురైన పర్వతారోహకులు ఎవరెస్ట్ లాంటి అత్యంత ఎత్తైన మంచు పర్వతాన్ని అధిరోహించాలని తపన పడడం అభినందనీయం. ప్రాణాలకు తెగించి సాహసం చేసే పర్వతారోహణ సాహస వీరులకు శుభాకాంక్షలు తెలియజేద్దాం, ఆ క్రీడ పట్ల యువతను ప్రోత్సహిద్దాం.

# తరతరాలకు తరగని వెలుగు..
# యుగపురుషుడు ఎన్.టి.ఆర్!

### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..
### మహానాడులో తారకరాముడిని స్మరించుకున్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు





**మే 28,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** తరతరాలకు తరగని వెలుగు.., యుగపురుషుడు ఎన్.టి.ఆర్.. అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. కడప వేదికగా జరుగుతున్న రెండో రోజు మహానాడులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాచిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., ఆ మహా నేతను స్మరించుకోవడంతో పాటు ఎన్టీఆర్ తెలుగుజాతికి అందించిన సేవలను గుర్తుకు చేసుకున్నారు.'కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు.. మహా పురుషులౌతారు. తరతరాలకు తరగని వెలుగవుతారు, ఇలవేలుపులౌతారు..' అంటూ వేటూరి రాసిన పాట.. తెలుగుతెర ఇలవేల్పు నందమూరి తారక రామారావుకు సరిగ్గా సరిపోతుందని చెప్పారు. ఆయన సినీ ప్రస్థానం అంతా ఆ పాట పల్లవిలోనే కనిపిస్తుందని తెలిపారు. చిత్ర పరిశ్రమలో ఎంతో మంది నటులు ఉంటారు. వివిధ తరహా పాత్రలు పోషించి ప్రేక్షకుల్ని మెప్పిస్తారు. కానీ, ప్రేక్షకులు దైవంగా భావించే మహానటుడు ఎన్.టి.రామారావు ఒక్కరేనన్నారాయన. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం అహర్నిశలు శ్రమించిన నందమూరి తారక రామారావు.., ప్రజా సేవకుడిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించి.., ప్రజాస్వామ్య విలువల్ని కాపాడి..,అసలుసిసలైన రాజకీయనేతగా..,రాజకీయాలకే వన్నె తెచ్చి.. ఎందరికో ఆదర్శంగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలో ఎంతో మంది మహానుభావులు పుట్టారు. వారి వారి రంగాల్లో అద్భుతమైన విజయాలు సాధించి పది మందికీ ఆదర్శంగా నిలిచారు. అయితే అందులో కొందరు కారణజన్ములుగా పేరు తెచ్చుకున్నారు. ప్రజలు వారిని దైవంగా కొలిచారు. తమ గుండెల్లో పవిత్రమైన స్థానాన్ని ఇచ్చారు. అలాంటి అతి కొద్దిమంది మహానుభావుల్లో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు అని కీర్తించారు. ఆ మహా నాయకుడి స్ఫూర్తితోనే ప్రస్తుతం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతూ.. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ నవ్యాంధ్ర నిర్మాణానికి బాటలు వేస్తున్నారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.

## తెలుగువారి ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన
# మహోన్నమైన వ్యక్తి నందమూరి తారక రామారావు

**మే 28,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** జిల్లా ఎస్పి క్యాంపు కార్యాలయం లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 పుట్టిన రోజు వేడుక ఎంతో ఘనంగా నిర్వహించి చిత్ర పటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. 1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరులో జన్మించిన ఎన్.టి.ఆర్ గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో విద్యనభ్యసించిన తర్వాత, సబ్-రిజిస్ట్రార్ గా కొద్దికాలం పనిచేసి, తన నటనాభిరుచిని అనుసరించి సినిమా రంగంలోకి అడుగుపెట్టారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1949లో విడుదలైన మనదేశంచిత్రం ద్వారా తెరంగేట్రం చేసిన ఎన్.టి.ఆర్ , ప్రపంచంలోనే తెలుగు వారికి గుర్తింపు తెచ్చేందుకు పాటు పడిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ గారని గుర్తు చేసు కొవడం చాలా సంతోషంగా ఉందన్నారు.సినీనటుడు గా ఎంతో గుర్తింపు తెచ్చుకోవడం తో పాటు, ప్రజల సమస్యలు



పై పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ గారు అన్నారు. 1977 నవంబర్ 19న దివిసీమలో ఉప్పెన వచ్చి వేలాది మంది ప్రజలు మరణించిన ఘటన చూసి చలించిపోయి, యావత్తూ సినీపరిశ్రమను దివిసీమ కు తీసుకువెళ్ళి మహనీయుడు ఎన్టీఆర్ గారన్నారు.జోలుపట్టి అక్కడ ప్రజల ఆకలిని తీర్చి, మేమున్నామంటూ భరోసా ఇచ్చి... నటనతోపాటు సేవాకార్యక్రమాలలో తనకుతానే చాటి అని చెప్పిన గొప్ప మనస్సున్న మారాజు ఎన్టీఆర్ అన్నారు.తరువాత తెలుగు వారి ఆత్మగౌరవం కోసం రాజకీయ అరంగేట్రం చేసి తొమ్మిది నెలలో పార్టీ పెట్టి అఖండమైన మెజారిటీతో తెలుగువారం అందరూ ఒకటే అని చాటి చెప్పి మహనీయుడు ఎన్టీఆర్ గారని ఎస్పీ గారు ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో శ్రీనివాసరావు అదనపు ఎస్పీ ఆర్మడ్ రిజర్వుడ్,రవీంద్ర రెడ్డి డీఎస్పీ, . చిరంజీవి డీఎస్పీ, ఆర్. ఐ. లు . రమణారెడ్డి, . రమణ, . హరి కృష్ణ, . రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఎస్. ఐ. ఎ.స్టీ.ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశం గర్వించదగ్గ నాయకుడు ఎన్టీఆర్

**మే 28,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, సెనేట్ హాల్‌లో పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు గారి జయంతిని ఘనంగా నిర్వహించింది. ముందుగా వైస్-ఛాన్సలర్ , రిజిస్ట్రార్, ఇతర ప్రముఖులు ,శ్రీ ఎన్. టి. రామారావుగారి చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు అర్పించారు. ఈ సమావేశంలో యస్వీయూ ఉపకులపతి ఆచార్య సిహెచ్. అప్పారావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ కేవలం సినిమా నటుడు ,రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, సామాన్యులకు గొంతుక ఇచ్చిన, తెలుగు వారి గౌరవాన్ని పెంపొందించిన మహానాయకుడని, అచంచలమైన క్రమశిక్షణ, సేవా దృక్పథంతో నాయకత్వం వహించిన వ్యక్తి అని ఆయన నొక్కి చెప్పారు. విశ్వవిద్యాలయం, సమాజం వారి పరిపాలనాదక్షత నుంచి సమయపాలన, సామాజిక బాధ్యత నేర్చుకోవాలని కట్టుబడి ఆయన పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు మాట్లాడుతూ,ఎన్టీఆర్ దృఢమైన క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధతను గుర్తు చేసుకున్నారు. యస్వీయూ ఉద్యోగులు ఈ లక్షణాలను అనుకరించాలని , పనికి సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు. ఎన్టీఆర్ గురించి అనేక మంది సీనియర్ ప్రొఫెసర్లు మరియు సిబ్బంది సభ్యులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ సీఎం %ఁ% సీఎస్ ప్రిన్సిపాల్ ఆచార్య పి. వి. నరసయ్య, తెలుగు మాట్లాడే వర్గాలకు సాధికారత కల్పించడంలో ఎన్టీఆర్ చేసిన ప్రయత్నా




లను వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల అభివృద్ధి మండలి డీన్ ఆచార్య ఎన్. చంద్రాయుడు స్వాగత ప్రసంగంతో ప్రారంభించారు. ఆయన కూడా ఈ కార్యక్రమా న్ని చాలా జాగ్రత్తగా సమన్వయపరిచారు. అసిస్టెంట్ అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ , వి. సురేష్ కుమార్ ప్రార్థన గీతం పాడా రు. మాజీ పాలక మండలి సభ్యుడు ఆచార్య పి. బాలసి ద్ధముని, ఆచార్య జి. ఆదినారాయణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగడపల్లి పంచాయతీలో స్వర్గీయ ఎన్టీ రామారావు 102వ జయంతిని ఘనంగా నిర్వహించిన...
# సర్పంచ్ కలుం బాపిరాజు, కూటమి నాయకులు

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 28** నటుడిగా, రాజకీయ నేతగా ప్రత్యేకత చాటుకున్న ఎన్టీఆర్ మరణించి ఏళ్లు గడుస్తున్నా తెలుగువారి గుండెల్లో నిలిచి ఉన్నారని ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు అన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతి పురస్కరించుకుని ప్రగడపల్లి పంచాయతీ కార్యాలయంలో బుధవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళు లర్పించారు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం సర్పంచ్ కలుం బాపిరాజు మాట్లాడుతూ. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రజాహిత, పాలనకు ప్రతీక నందమూరి తారక రామారావు అని కొనియాడారు. రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని అందజేసి పేదవారి గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ప్రజల మనిషి అని ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టాడరని అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ కలుం బాపిరాజు, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు దాపర్తి బాబురావు, నర్సారపు నాగేంద్ర, మామిడిపల్లి ప్రసాద్, జాను పాముల సుబ్రహ్మణ్యం, కంబాల నాగు, సీతారపు తమ్మి రెడ్డి, కరకం కామరాజు, శంకరపు కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ చాపర్ల వెంకటాచలం, రుద్రం రామకృష్ణ,కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.





### శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు...






**మే 28,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి ఉత్సవాలను మహిళా వర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీ రామారావు విగ్రహానికి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వి ఉమ , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ రజనీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు ఈ రాష్ట్రం కోసం చేసినటువంటి ఎన్నో విధములైన సేవలను కొనియాడారు ఈరోజు మహిళా యూనివర్సిటీ ఈ స్థాయిలో ఉండటానికి 43 సంవత్సరాల ముందు ఆయన ఆడవారి కోసం ప్రత్యేకంగా యూనివర్సిటీని స్థాపించి వారి ఉన్నతికి పునాది వేశారు, చాలామంది విద్యార్థినులు ఇక్కడ ఉత్తీర్ణతను సాధించి దేశ విదేశాలలో ఎన్నో ఉన్నత పదవులలో రాణిస్తున్నారు. ఆ ఘనత అంతా కూడా నందమూరి తారక రామారావుదే. మేమందరం ఆయనకి ఎంతో రుణపడి ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ రిజిస్ట్రార్ , ఇంజనీర్ శ్రీనివాస్ , వివిధ విభాగాల డీన్లు విభాగాధిపతులు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

### తిరుపతిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు...



**మే 28,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** తిరుపతిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. నందమూరి తారకరామారావు 102 వ జయంతి సందర్భంగా తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో తిరుపతి టిడిపి పార్లమెంటు అధ్యక్షులు %ఁ% ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ జి నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అలాగే 102వ జయంతి సందర్భంగా ఆయన సేవలు, ధైర్యం, ప్రజాసేవలను స్మరించుకుంటూ 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి బలమైన ప్రత్యామ్నాయంగా మారారు. 1983లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించి, ఎన్.టి.ఆర్ గారు తెలుగు చలనచిత్ర నటుడిగా ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఆయన పాలనలో అందరికీ సంక్షేమం లక్ష్యంగా ఉన్న కార్యక్రమాలు అమలయ్యాయి. ముఖ్యంగా రూ. 2 కిలో బియ్యం, ప్రక్క గృహాల నిర్మాణం, పేదలకు ప్రభుత్వం పథకాలు చేరువ చేయడం బిసి లకు రాజకీయంగా ప్రాధాన్యత తిరుపతి లో స్విమ్స్ హాస్పిటల్ బర్డ్ హాస్పిటల్ మహిళా విశ్వవిద్యాలయం మహిళా ప్రాంగణం తెలుగు గంగ అనేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి "అన్న పరిపాలన ఒక స్వర్ణయుగం " అని వక్తలు కొనియాడారు, ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా నాయకులు యశ్వంత్ రెడ్డి, రవిశంకర్ యాదవ్, రాజయ్య, యూనిట్ ఇంచార్జ్ రామా యాదవ్, ముని రామయ్య, రమణ, టిఎన్టియుసి నాయకులు నాని మరియు మిత్రబృందం, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పురుషోత్తం యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### బర్డ్ హాస్పిటల్ డైరెక్టర్ ను సత్కరించిన టీటీడీ ఎంప్లాయిస్ యూనియన్..



**మే 28,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** "విశ్వ వైద్య దివ్యాంగ్ బంధు" బిరుదు గ్రహీత, జీవిత సాఫల్య పురస్కారం గ్రహీత, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, దేశవ్యాప్తంగా అనేక పోలియో సర్జికల్ మరియు స్క్రీనింగ్ శిబిరాలకు నాయకత్వం వహించిన గొప్ప వ్యక్తి %శ్రీశ్రీ% డాక్టర్ గూడూరు జగదీష్ గారు నేడు బర్డ్ హాస్పిటల్ డైరెక్టర్ గా పదవీ భాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర సహా అధ్యక్షులు, టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు డైరెక్టర్ మరియు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి చౌదరి, వర్కింగ్ ప్రెసిడెంట్ వంకీపురం పవన్, సభ్యులు రవి కుమార్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

### కొమ్ముగూడెం సెంటర్లో స్వర్గీయ ఎన్టీఆర్ రామారావు 102 వ జయంతి వేడుకలు...




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 28** బుట్టాయగూడెం మండలం కొమ్ముగూడెం సెంటర్ నందు ఎన్టీఆర్ విగ్రహ వద్ద నందమూరి తారక రామారావు 102 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది తెలుగువారి ఆత్మగౌరవం కాపాడేందుకు అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని నాయకులు కార్యకర్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండ్రపగడ శ్రీనివాసరావు, గద్దె అబ్బులు, ఆలపాటి పని కిషోర్, కుందుల శ్రీను, మనెల్లి బాలు, మానికల శ్రీను, మందపాటి మోజేష్, షేక్ బాజీ, తదితరులు పాల్గొన్నారు

## సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని

# త్రికరణ శుద్ధిగా నమ్మినమహానేత ఎన్టీఆర్

**మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల జిల్లా : బ్యూరో 28,( ప్రజా జ్యోతి ):** నంద్యాల శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు , నంద్యాల జిల్లా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు యుగపురుషులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తి శేషులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... అధికారం అన్నది అనుభవించడానికి కాదు, ప్రజలకు సేవ చేయడానికి అన్న మానవీయ సిద్ధాంతాన్ని తొలిసారిగా రాజకీయాల్లోకి, పాలనలోకి తెచ్చి ఆచరించి చూపిన మహనీయుడు ఎన్టీఆర్ , అప్పటివరకు ఓటు బ్యాంకులుగా పరిగణించబడిన పేదల కడుపులోని ఆకలిని, బతుకులోని కష్టాలని తొంగిచూసిన తొలి రాజకీయనాయకుడు ఎన్టీఆర్. ప్రతి తెలుగువాడు గర్వించేలా సినీ, రాజకీయ రంగాలలో ఒక అసాధారణ చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ విశ్వవిఖ్యాతుని ఆదర్శాలను, సామాన్యుడిగా జన్మించి అసామాన్య చరిత్రను సృష్టించిన మహనీయుడు ఎన్టీఆర్ జనంలో రాజకీయ చైతన్యానికి నాంది పలికి, తెలుగువారి జీవనగతినే మార్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ సంస్కరణల ద్వారానే ఎందరో పేదలకు న్యాయం జరిగిందన్నారు. ఆస్తిలో ఆడపిల్లకు సమాన హక్కు , రెండు రూపాయలకే కిలో బియ్యం , మండల వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజా రంజకమైన పాలన అందించిన నాయకుడు, తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. పేదవారికి కూడు, గూడు, బట్ట ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారు. సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు ఎన్టీఆర్ అని రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , ఏ వి ఆర్ ప్రసాద్, దూదేకుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ బాబాన్ , టీడీపీ పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, నంద్యాల మండలం అధ్యక్షులు మునగాల విశ్వనాథ్ రెడ్డి, నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్లు ఖండే శ్యామ్ సుందర్ లాల్, శ్రీదేవి, జైనబి, నాగార్జున పెద్ద ఎత్తున నంద్యాల అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వికసిత కృషి సంకల్ప్ అభియాన్

**-సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జి. ధనలక్ష్మి**

**నంద్యాల జిల్లా : బ్యూరో మే 28,(ప్రజా జ్యోతి)** వికసిత కృషి సంకల్ప్( వికేఎస్పి) వ్యవసాయ దిగుబడిని పెంచడానికి, శాస్త్రవేత్తలు మరియు రైతులను అనుసంధానించే లక్ష్యంతో మే 29 నుండి జూన్ 12 వరకు 15 రోజుల పాటు జిల్లా అంతటా నిర్వహించడం జరుగుతుందని సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ డాక్టర్ జి ధనలక్ష్మి పేర్కొన్నారు.భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐ సి ఏ ఆర్) సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యవసాయ మరియు ఇతర విభాగాల మద్దతుతో యగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) క్షేత్ర స్థాయిలో అమలు చేస్తోంది. కెవికె సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ డాక్టర్ ధనలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా 2025 ఖరీఫ్ సన్నాహక వ్యవసాయ ప్రణాళికను వివరిస్తూ, కేంద్ర వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.ఇందులో కె వి కె బృందం, భారత చిరుదాన్య



పరిశోధన సంస్థ హైదరబాద్, శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు కలిసి, జిల్లాలోని 135 గ్రామల్లో అన్నీ మండలాల్లో పర్యటించనున్నారు.ఈ కార్యక్రమంలో పంటల యజమాన్యం, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, సెంద్రీయ వ్యవసాయం, విలువ ఆధారిత ఉత్పత్తులు, పశు పోషణ మరియు ఇతర సంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తూ రైతులతో నేరుగా సంభాషిస్తారు. అలాగే ఎంపిక చేసిన గ్రామాలలో క్రేన్ ఆధారిత స్ప్రేయింగ్ ప్రదర్శనలు నిర్వహించబడతాయి. వ్యవసాయ రంగంలో సాంకేతిక పురోగతిపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించడం ఈ ప్రదర్శనల లక్ష్యం..ఈ కార్యక్రమ సందర్భంగా, శాస్త్రవేత్తలు రైతుల పొలాలను సందర్శించి, పంటలను పరిశీలిస్తారు. పురుగు తెగుల్లా యాజమాన్య పద్ధతులు వివరిస్తారు మరియు రైతులు ఎదుర్కొంటున్న కొత్త సవాళ్లను పరిష్కరించడానికి పరిశోధన కార్యకలాపాల ప్రణాళికలు సైతం చేస్తారు. రైతు లందరూ చురుకుగా పాల్గొనాలని. వ్యవసాయాన్ని మెరుగుపర చడానికి ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని డాక్టర్ ధనలక్ష్మి ఆకాంక్షించారు.

## ఉగ్రవాదాన్ని ప్రతిఘటితం మతసామరస్యాన్ని

# ప్రజల ఐక్యతను కాపాడుకుందాం.!





**100 మీటర్ల త్రివర్ణ పతాకంతో నేడు తిరుపతి పురవీధులలో ప్రదర్శన.!!**

**మే 28,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** పహల్గంలో ఏప్రిల్ 22న 26 మంది పర్యాటకులను టెర్రరిస్టులు బలిగొన్న దానికి వ్యతిరేకంగా ఉగ్రవాదం నశించాలి యుద్ధోన్మాదం మతోన్మాదం నేడు తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయము నుండి నాలుగు కాళ్ల మండపం గాంధీ రోడ్డు తీర్థకట్ట వీధి వివి మహల్ రోడ్డు మీదుగా తిరిగి పాత మున్సిపల్ కార్యాలయం వద్దకు 100 మీటర్ల త్రివర్ణ పతాకంతో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథం దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య నాయకులు రఫీ హిందుస్తానీ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్ర దాడిని ఖండించడంలో ప్రదర్శించిన ఐక్యత సమైక్యత స్ఫూర్తి ఒక్కతాటిపై నిలిపిందన్నారు. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన 26 మంది మన రాష్ట్రానికి చంద్రమౌళి మధుసూదన్ రావు హత్యాకాండ కు బలైనారని మనుషులను వారి మతాన్ని తెలుసుకొని హత్య చేయడం ద్వారా ఉగ్రవాదులు దేశంలో విభజనను తీసుకురావాలని మత విద్వేషాలు రెచ్చగొట్టాలని పథకం పన్నారని అన్నారు. కులం మతం జాతి భేదం లేకుండా మన సమాజంలోని అన్ని తరగతుల ప్రజలు ఈ గాథకంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారని అన్నారు. భారత్ పార్కుల మధ్య కాల్పుల విరమణకు సంబంధించి ఇరుదేశాల ప్రతినిధుల నుండి అధికారిక ప్రకటన రాకుండానే అమెరికా అధ్యక్షుడు ప్రకటన విడుదల చేయడం ప్రజల్లో ఆందోళనకు గురిచేస్తుంది అని అన్నారు. మోడీ ప్రభుత్వం ట్రంప్ నే విశ్వ గురువుగా భావించి సలాం కొడుతున్నదని ఎద్దేవ చేశారు. ఆపరేషన్ సింధూర్ జయప్రదం అయిందని కాల్పులు ఎందుకు కొనసాగాయని అన్నారు. ఉన్నట్లుండి ఎందుకు విరమించారన్న ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వాణిజ్య ప్రయోజనాల కోసమే కాల్పులు విరమణ చేసినట్లు ట్రంప్ తాజాగా ప్రకటించాడు. ఈ మొత్తం ఘటనపై వెంటనే పార్లమెంటు సమావేశం జరిపి ప్రధాని మోడీ వాస్తవమైన స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రజాప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సిపిఎం సిపిఐ ఆర్పిఐ ముస్లిం మైనారిటీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. కాల్పుల విరమణ విషయంలో ట్రంప్ చెప్పినట్లు నడుచుకుని ప్రధాని మోడీ దేశ ప్రతిష్టకు భంగం కలిగించారని అన్నారు. తన వైఫల్యం నుండి బయట పడటానికి తిరంగా యాత్ర అంటూ బిజెపి కొత్త నాటకానికి ఈ నాటకాలను ప్రజలు ఎండగట్టే రోజులు అది తొందరలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు టీ సుబ్రహ్మణ్యం సిపిఎం కే వేణుగోపాల్ ఎస్ జయచంద్ర పి సాయి లక్ష్మి మాధవ కృష్ణ పి బుజ్జి హేమలత నరేంద్ర జి బాలసుబ్రమణ్యం మునిరాజా రాధాకృష్ణ జయంతి సుందరం బాదుల్లా సిపిఐ నాయకులు రాధాకృష్ణ యండి రవి కేవైరాజా అల్లా బక్షో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు లో రణస్థలం టిడిపి నేతలు

**పాల్గొన్న జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**

**రణస్థలం , ప్రజా జ్యోతి న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మహానాడుకు రణస్థలం మండలం నుండి పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు తరలివెళ్లారు . కడప వేదికగా మహానాడు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు,రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ,పలువురు మండల నేతలు పాల్గొన్నారు.




## ఆర్ యస్ రంగాపురం గ్రామంలో నేటికీ అంటరానితనం

**ఆ గ్రామంలో ఎస్సీలకు ప్లాట్లు అమ్మకపోవడమే ఇందుకు నిదర్శనం**

**కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ తో సత్కరించిన తప్పని కుల వివక్షత**

**జిల్లా ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షుడు అనిల్ మాదిగ**

**నంద్యాల జిల్లా : బ్యూరో మే 28 ,(ప్రజా జ్యోతి) :** బేతంచర్ల మండలపరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో నేటికీ అంటరానితనం ఉందని ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అనిల్ మాదిగ బుధ వారం ఓ ప్రకటన లో తెలిపారు. ఆయన మాట్లాడుతూ... స్థానిక గ్రామంలో అంటరానితనం, కుల , వివక్షత పోలేదు రూపం మాత్రమే మార్చింది అనేదానికి నిలువెత్తు సాక్ష్యం ఎస్సి లకు ప్లాట్లు అమ్మకపోవడమే అని అయన అన్నారు. ఎస్సి,ఎస్టీ బడుగు బలహీన వర్గాల పై కుల వివక్షత చూపిస్తున్న వారిపై



ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి,వారిని కట్టినంగా శిక్షించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగాపురం గ్రామం లో కుల వివక్షత బైట పడింది, గ్రామం లో ఉన్న కొందరు అగ్రకులస్థులు ఫ్లాట్ లు వేశారని,ఆ ఫ్లాట్ లు కొనడానికి అదే గ్రామం కి చెందిన ఎస్సి లు పోతే, ఎస్సి లకు మేము ఫ్లాట్ లు అమ్మము అని వారు చెప్పి వెనుక కు పంపారని బాధితులు తెలిపారు. ఈ విషయం ఎమ్మార్పీఎస్ తీవ్ర స్థాయి తో స్పందించింది, స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా గ్రామలో కుల వివక్షత, అంటరానితనం ఉండటం చాలా బాధ కారణం అన్ని, కుల వివక్షత వాళ్ళ ఎస్సి లకు ఫ్లాట్ లు అమ్మకుండా అవమానపరిచిన వారిపై, ఎస్సి,ఎస్టీ కేసు నమోదు చేసి ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా చట్టపరమైన చర్య లు తీసుకోవవాలని, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అనిల్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎమ్మెస్ ఎఫ్ నాయకులు రామకృష్ణ, మధు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం




**ప్రజా జ్యోతి విలేకర్: బి ఎస్ వి ప్రసాద్** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక శాఖ వారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ది.30.05.2025వ తేదీన శ్రీ రామాలయం ప్రక్కన గల వార్షిక కళ్యాణ వేదిక ముందు భాగమున యోగా దినోత్సవం కార్యక్రమములు ఉదయం 7.00గంటల నుండి ప్రారంభించి 9.00 గంటల వరకూ జరుపబడును. సదరు కార్యక్రమమునకు భక్తులు, గ్రామస్తులు మరియు సిబ్బంది అందరూ అనగా వ్రతపురోహితులు, నాయి బ్రాహ్మణులు, సెక్యూరిటీ సిబ్బంది మొదలగు వారు తెల్లని దుస్తులుతో విధిగా హాజరు కావలసిందిగా దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు మరియు దేవస్థాన ఉద్యోగులు పిలుపునిస్తూ అదేవిధంగా మీ ద్వారా తెలియ జేయవలసినదిగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారిని కోరడమైనది

## వేతనాలు ఇవ్వకపోతే బ్రతికేది ఎలా?





**పోడూరు / ఆచంట.మే 28,ప్రజాజ్యోతిన్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఏ రోజు కూలి డబ్బులతో ఆ పూట గడిపి బతికే వ్యవసాయ కూలీలకు వేతనాలు ఇవ్వకపోతే బ్రతికేది ఎలా అని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం కొడమంచిలి పంచాయతీ పరిధి తురకవాని మెరక గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలిల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు 200 రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. పనికి తగ్గా వేతనం రూ. 600 చెల్లించాలన్నారు. పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు నెలలు తరబడి వేతనాలు చెల్లించడం లేదని కూలీలు ఆయన వద్ద వాపోయారు. అదాని, అంబానీ వంటి ప్రపంచ కోటీశ్వరులకు రు 12 లక్షల కోట్లు పైగా అప్పులు రద్దు చేశారని తెలిపారు. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీ చట్టానికి మాత్రం మొండి చెయ్యి చూపుతున్నారని విమర్శించారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు జామకాయలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు, నాయకులు బండి రంగారావు, మచ్చ సుబ్బారావు, ఇంజేటి వీరయ్య, కారుపల్లి రాజు, కారుపల్లి పరంజ్యోతి, ఇంజేటి నరసింహమూర్తి, నాగరాజు, సూర్యకాంతం, బాల సావిత్రి, వెంకటలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 12. ఎకరాల 76. సెంట్లు భూమి కబ్జాకు నిరసనగా సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో

# అనంతగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద రైతులుధర్నా

అనంతగిరి మే.28 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్.శంకర్. భీం పోలు పంచాయతీ అంటేనే ప్రజల గుండెల్లో అలజడి మొదలవుతుంది. ఏప్పుడు.ఏ సమస్య వస్తుందో. ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులలో పంచాయితీ ప్రజలు. బిక్కు బిక్కు మం టు కాలం గడుపుతుంటారు. 24. గ్రామపంచాయతీలకు గాను అందులో బీం పో లుపంచాయతీ ఒక్కటే అధికారులకు. ప్రజలకు తలనొప్పిగా ఉంటుంది అనేదిచెప్పక తప్పదు. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. బీం పో లు గ్రామ పంచాయితీ. భీం పోలు గ్రామస్తులు మూతి బోయిన సింహాచలం. పూడిక సన్యాసి దేముడు. గోడ రాములు. వన్నెపూరి కన్నయ్య. ఎరుకుల దొర. దేవుడు. ఎనిమిది మంది గిరిజన రైతులకు 1996వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 12 ఎకరాల.. 76 సెంట్లు భూమి డి. పట్టాల పేరుతో పంపిణీ చేసింది. ప్రస్తుతం రైతులు సాగులో ఉన్నారు. రైతులు సాగు చేస్తున్న భూమి నందకోట గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 28. లో ఉంది. అంతా బాగున్న అల్లుడు నోట్లో శని అన్న మాదిరిగా. రమేష్ అనే భూ వ్యాపారి అనంతగిరి మండల రెవెన్యూ శాఖ అండదండలతో భూ కబ్జాకు ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో అనంతగిరి సి.పి. ఎం పార్టీ నాయకులు డి.గంగరాజు. మోసియా . జేష్ఠ రవణ ల ఆధ్వర్యంలో భూ కబ్జాకు నిరసనగా బుధవారం నాడు అనంతగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం రైతులు చేపట్టారు. రైతులు



మాట్లాడుతూ. నిరుపేదలైన గిరిజన రైతులకు ప్రభుత్వ భూమి బ్రతకమని ఇస్తే కొందరు భూ కబ్జాదారులు మా భూములను కబ్జా చేసేందుకు ఉమ్మరంగా ప్రయత్నాలు జరుపుతున్నారని నినాదాలు చేశారు. కార్యక్రమంలో రైతులు సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కాలపర్తి సచివాలయానికి ఇంటర్నెట్ సదుపాయం

### - ఏర్పాటు చేసిన జనసేన పార్టీ నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు

**ఆముదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** బూర్జ మండలం, కాలపర్తి సచివాలయము కి గత ఐదు సంవత్సరాలుగా ఇంటర్నెట్ సదుపాయం లేకపోవడం వల్ల ప్రజలకు ప్రభుత్వం సేవలు అందించడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ విషయాన్ని సచివాలయం సిబ్బంది , కూటమి నాయకులు బగాది శ్రీరామ్మూర్తి (మాజీ సర్పంచ్), కోరుకొండ రామినాయుడు ద్వారా తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు ( కె.ఎం.ఆర్ ) ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి) , బుధవారం నాడు కాలపర్తి సచివాలయము కి ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేశారు. తమ ఇబ్బంది పై సానుకూలంగా స్పందించి ఇంటర్నెట్ సేవలను ఏర్పాటు చేసిన కె.ఎం.ఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సచివాల యం సిబ్బంది మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ప్రధానమైన ఇంటర్నెట్ సమస్యను పరిష్కారం చేసి, ప్రభుత్వం అందించే సేవలు అన్నింటిని, ప్రజలకు సుల భంగా, వేగవంతంగా అందించడానికి అవకాశం కల్పించిన కోరుకొండ మల్లేశ్వరరావు కి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. వీరితోపాటు ఇంటర్నెట్ సమస్య పరిష్కారం అవ్వడానికి సమన్వయం చేసిన బగాది శ్రీరామమూర్తి కి, కోరుకొండ రామినాయుడు గకి సచివాలయం సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.



# సాహసోపేతమైన పరిపాలనకు నిదర్శనం చంద్రబాబు

ఉత్తరాంధ్ర అభివృద్దే ఆయన ధ్యేయం
ఉత్తరాంధ్రను ఒట్టి ఆంధ్రాగా మార్చిన పార్టీ వైసిపి
ఉత్తరాంధ్ర అంటే వెనుకబాటు తనం కాదు మహా ఉద్యమం
ఉత్తరాంధ్ర ఉద్యమంలో టిడిపి పార్టీ పాత్ర గణనీయం
ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆముదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** సాహసోపేతమైన పరిపాలనకు నిదర్శనం తెలుగుదేశం పార్టీ అధినేత ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆముదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే,రాష్ట్ర పి. యూ .సి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. కడప వేదికగా జరిగిన మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉత్తరాంధ్ర అభివృద్ధి పై ప్రసంగించారు. ఉత్తరాంధ్ర అంటే వెనుకబాటు తనం కాదని మహా ఉద్యమం అని పేర్కొన్నారు. ఈ ఉద్యమం లో తెలుగుదేశం పార్టీ పాత్ర అత్యంత కీలకమైనదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించక ముందు ఉత్తరాంధ్ర లో ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్టే పరిస్థితులు లేవన్నారు. నంద మూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన తరువాత ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి పురోగతి సాధించిందన్నారు. ఆయన అధికారం చేపట్టక రాష్ట్రంలో 60 శాతం భూములు సాగునీటికి నోచుకున్నాయంటే కారణం తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. గడచిన ఐదేళ్లలో అధికారంలో ఉన్న వైసిపి పార్టీ ఉత్తరాంధ్ర అభివృద్ధిని పూర్తిస్థాయిలో విస్మరించిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి హయంలో ఉత్తరాంధ్ర మంత్రులుగా పనిచేసిన వారుకూడా జగన్ అరాచకాలకు వత్తాసు పలికారని విమర్శించారు. ఆయన హయంలో ఉత్తరాంధ్ర పరిస్థితి అధ్వానంగా మారిందని ఆరోపించారు.



హుద్ హుద్ వంటి విపత్కర పరిస్థితుల్లో చంద్రబాబు సమయస్ఫూర్తితో వ్యవహరించారని తెలిపారు. హుద్ హుద్ నుండి ఉత్తరాంధ్ర ప్రజలను ఆదుకునేందుకు చంద్రబాబు చేరుకుని 9 రోజుల పాటు బస్సు లోనే ఉండి అతలాకుతలం అయిన విశాఖ నగరాన్ని మళ్ళీ దారికి లోకి తెచ్చిన ఆయన నాయకత్వం పరిపాలన దక్షతకు నిదర్శనమని కొనియాడారు. విశాఖ నగరాన్ని ఆర్థిక రాజధానిగా మార్చాలని , ఐటీ హబ్ గా మార్చాలని చంద్రబాబు ప్రయత్నిస్తే గత ఐదేళ్లలో అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి విశాఖను పూర్తిగా నాశనం చేశారన్నారు. జగన్ దాస్టిక పరిపాలనలో విశాఖపట్నం నుండి 14 ఐటీ కంపెనీలు తరలిపోయాయని ఉత్తరాంధ్ర అభివృద్ధిలో వైసిపి పార్టీ పాత్ర శూన్యమని తెలిపారు. అటువంటి ఉత్తరాంధ్ర ను తిరిగి అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు అంటేనే పేదవాడికి భరోసా , రైతులకు నేస్తం , అధికారం అంటే భాధ్యత అని పేర్కొన్నారు.

### తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో

### మండల సర్వసభ సమావేశం జనరల్ బాడీ మీటింగ్

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం జనరల్ బాడీ మీటింగ్ బుధవారం జరిగింది. ఎంపీపీ ఆర్ రామాంజినమ్మ అధ్యక్షతన,ఎంపీడీవో విశ్వ మోహన్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు మండలంలో ఉన్న ఆయా శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. గతంలో పనిచేసిన, చేయవలసిన పనులు అభివృద్ధి పై చర్చించారు.ప్రతి గ్రామంలోనూ పారిశుద్ధ్యం, టీచర్ల కొరత, రోడ్ల తదితర సమస్యల పై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి డబ్బులు వస్తే సమస్యలు పరిష్కరిస్తామని మండల అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు, ఈ ఓ ఆర్ డి, శ్రీహరి, ఏ పీ ఓ హేమ సుందర్, ఏపిఎం రాధాకృష్ణ, అగ్రికల్చర్ ఏవో పవన్ కుమార్,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు పాల్గొన్నారు.




### బర్డ్ హాస్పిటల్ డైరెక్టర్గా డాక్టర్ జగదీష్...



**మే 28,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ యాజమాన్యం ఆకాంక్షలకు అనుగుణంగా బర్డ్ ఆసుపత్రి పురోభివృద్ధికి కృషి చేస్తానని నూతన సంచాలకులు డాక్టర్ గుడారు జగదీష్ చెప్పారు. సుదీర్ఘ కాలంగా బర్డ్ ఆసుపత్రికి పూర్తిస్థాయి డైరెక్టర్ లేకపోవడంతో వైద్యసేవలు కుంటుపడ్డాయి. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బర్డ్ సంచాలకులుగా డాక్టర్ గుడారు జగదీష్ ను నియమించింది. ఆ మేరకు టీటీడీ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు బుధవారం ఉదయం అయిన సిమ్స్ సర్కిల్లోని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం బర్డ్ ఆసుపత్రికి చేరుకుని నూతన సంచాలకులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగా బర్డ్ ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేలా సేవలను విస్తరిస్తామని డాక్టర్ జగదీష్ ధీమా వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నగరంలోని పలువురు ప్రముఖులు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది డాక్టర్ జగదీష్ ని కలిసి తమ అభినందనలు తెలియజేశారు

### వేణుగోపాల్ కాలనీ వాసులపై దౌర్జన్యం చేసి ఇల్లు కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

కూల్చివేసిన స్థలంలోనే ఇల్లు నిర్మించి పునరావాసం కల్పించాలి.
తెలుగుదేశం పార్టీ మహానాడులో వేణుగోపాల్ కాలనీ వాసుల సమస్యపై తీర్మానం చేయాలి అఖిలపక్షం డిమాండ్.






**మే 28,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** తిరుపతి నగరానికి కూత వేటు దూరంలో ఉన్న తిరుమల నగర్ పంచాయతీ వేణుగోపాల్ కాలనీ 26వ తేదీ సోమవారం సమయంలో 300 మందితో ఏడు జెసిబి లు ఒక ట్రాక్టర్ తీసుకుని వెళ్లి ఇళ్లను ధ్వంసం చేసి నేలమట్టం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నేడు ఆ కాలనీలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ పి ఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య పరిశీలన చేసి ఈ సమస్యపై నాలుగు గంటలకు జిల్లా కలెక్టర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చి వివరించడం జరిగింది. కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, ఆర్.పి.ఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య, సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్, సిపిఐ నగర కార్యదర్శి జే విశ్వనాథం, సిపిఎం జి బాలసుబ్రమణ్యం, పి బుజ్జి, బి మునిరాజా లతో పాటు కాలనీవాసులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైతే ఈ దౌర్జన్యానికి పాల్పడ్డారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వం కోల్పోయిన పేదలకు ఇల్లు నిర్మించి పునరావాసం కల్పించాలని, ప్రభుత్వం వీరికి అన్ని రకాలుగా నిత్యవసర సరుకులు కూడా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలను విన్న కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి వెంటనే ఆర్డీవో తో జిల్లా ఎస్పీ తిరుచానూరు సిఐ వారితో వెంటనే వివరాలు తెలుసుకొని ఎవరైతే ఈ దాడికి వాళ్లను గుర్తించి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని తెలిపారు. రేపు ఉదయం ఆర్డీవో గారిని నేరుగా సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించాలని చెప్పారు. ఈ సమస్యల పట్ల పరిష్కారం చేయాలని కూటమి ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలని సిపిఎం సిపిఐ ఆర్పిఐ డిమాండ్ చేశాయి.

### ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన

గుద్దటి వారి కుటుంబాన్ని పరామర్శించిన మురళిరాజు



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన గుద్దటి సత్యనారాయణ ఇటీవల కాలంలో స్వర్గస్తులయ్యారు వారి కుటుంబాన్ని పరామర్శించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %c% నరసాపురం పార్లమెంటు పరిశీలకులు %c% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు ,జవ్వల దొరబాబు ,గుమ్మిడి రామకృష్ణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏలేశ్వరంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు చేపట్టిన టీడీపి శ్రేణులు...



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం నగర పంచాయతీలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశానుసారం నగర పంచాయతీ టీడీపి నాయకులు బొదిరెడ్డి సూచనలుతో పార్టీ కార్యాలయము వద్ద %చీ=% చిత్ర పటానికి పూల మాలవేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.జహహెూ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. మాజి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు పేదల పట్ల అంకిత భావంతో మెలిగే వారిని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదం నకు నిలువెత్తు నిదర్శనం ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టిం పెద్దకాపు, కౌన్సిలర్ లు, పెంద్ర శీను, ఎండగుడి నాగబాబు కోణాలవెంకట రమణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు, అనంతారపు రాజు, రాతికిది సతీశ్,పెద్ద సంఖ్యలో టీడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ఎలమంచిలి ఎంపీపీగా ఇనుకొండ ధనలక్ష్మి బాధ్యతలు స్వీకరణ.



**యలమంచిలి మే 28, ప్రజాజ్యోతి ప్రతినిధి:** పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఇనుకొండ ధనలక్ష్మి రవికుమార్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా స్వగ్రామం ఏనుగు వానిలంక నుంచి ర్యాలీగా బయలుదేరి మండల పరిషత్ కార్యాలయం చేరుకున్నారు. అనంతరం ఎంపిపి గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఎంపీపీ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఇనుకొండ ధనలక్ష్మిని వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు, ఎంపీటీసీలు,సర్పంచులు, అభిమానులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## ఇటీవల ఎన్నికైన ఎంపీపీ,ఆర్ రామంజినమ్మను ఎంపీపీ చాంబర్లో సన్మానించిన పంచాయతీ కార్యదర్శులు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో ఇటీవల ఎంపీపీగా ఎన్నికైన ఆర్ రామంజినమ్మ ను బుధవారం ఎంపీపీ చాంబర్లో పంచాయతీ కార్యదర్శులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఎంపీపీ ఆర్. రామాంజనమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేసే ప్రజల మన్నులు పొందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గౌరవ సలహాదారుడు ఆర్. హనుమంతు ,ఎంపీడీవో విశ్వమోహన్, యు ఓ ఆర్ డి శ్రీహరి ,జూనియర్ అసిస్టెంట్ రామ బ్రహ్మ ,పంచాయతీ కార్యదర్శులు రాజు నాయక్, నారాయణస్వామి, కార్తీక్ రంగనాథ్ ,గోపాల్ , చిన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం అధ్యక్షులు ఆనంద్‌కు ఘన సన్మానం



**గుంతకల్లు మే 28 (ప్రజాజ్యోతి):** ఇటీవల ఎమ్మార్పీఎస్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్నికైన ఎల్లిపాయల ఆనంద్ ను బుధవారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లోని సావిత్రిబాయి పూలే మహిళ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోక భారతి ఆధ్వర్యంలో ఎల్లిపాయల ఆనంద్ కు శాలవాల పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోక భారతి మాట్లాడుతూ ఎల్లిపాయల ఆనంద్ ఎమ్మార్పీఎస్ లో ఒక సాధారణ కార్యకర్తగా ఉంటూ గత 20 సంవత్సరా లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరియు జిల్లా నాయకులు ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలలో పోరాటాలు చేశారు. అలాగే జాతి కోసమే కాకుండా ప్రజా పోరాటాలు కూడా చేశారని, ఆయన చేస్తున్న పోరాటాలను గుర్తించి గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్నికచేయడం చాలా శుభ సందర్భంగా అలాగే మున్ముందు కూడా ఆనంద్ ప్రజా పోరాటాలు చేస్తూ మరిన్ని పదవులు అధిరోహించాలని పలువురు పేర్కొంటూ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ యువజన సేవా సమితి ధనరాజ్, టి.అమర్నాథ్, పామయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అరుణ్, తలారి.ఆనందరాజు, ప్రవీణ్ కుమార్, నవ్యాంధ్ర టైలర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బట్నపాటు రామాంజనేయు లు,కె. మహేష్,అద్దిగేరి రవికుమార్, ప్రదీప్, కృష్ణ, నెట్టుకల్లు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా పేదలకు సహాయాన్ని అందిస్తున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యాజమాన్యం







**తాళ్లపూడి/రాజమండ్రి, మే 28, ప్రజాజ్యోతి న్యూస్** పేదవారు ఆకలితో అలమటించకుండా ఉండాలని గొప్ప మంచి ఆలోచనతో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యాజమాన్యం గత రెండు సంవత్సరాల నుంచి ప్రతిరోజు నిరుపేదలకు భోజనాలు పెట్టడం జరుగుతుందని రాజమండ్రి శాఖ తెలిపింది. బుధవారం రాజమండ్రి లోని సుమారు 400 మందికి అల్పాహారాన్ని ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ చేతుల మీదుగా అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ పేదవారికి భోజనాలు అందించాలనే లక్ష్యంతో మలబార్ గ్రూప్ 'హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమాన్ని ప్రారంభించడం గొప్ప ఆలోచనని వ్యాపారంలో వచ్చిన లాభాలలో కొంత పేదవారి కోసం వెచ్చించి మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు మలబార్ యాజమాన్యాన్ని జవహర్ అభినందించారు. ఈ సందర్భంగా షోరూం డైరెక్టర్ కిషోర్ మహమ్మద్ అలీ మాట్లాడుతూ హంగర్ ఫ్రీ వరల్డ్' ప్రాజెక్ట్ లో భాగంగా, ప్రస్తుతం భారత్ మరియు జాంబియా దేశాల్లో ప్రతిరోజూ 70,000 భోజనాలు పంపిణీ చేయబడుతున్నాయన్నారు. 'హంగర్ ఫ్రీ వరల్డ్' ప్రాజెక్ట్ నిర్వహణకు, ఆధునిక సౌకర్యాలతో కూడిన అత్యాధునిక వంటశాలలు నిర్వహించబడుతున్నాయి. శిక్షణ పొందిన వంట నిపుణులు మరియు పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించే సిబ్బంది అంకితభావంతో పని చేస్తున్నారని అన్నారు. పేదవారికి విద్య మరియు సామాజిక సంక్షేమ పథకం క్రింద, భారతదేశ వ్యాప్తంగా 716 మైక్రో లెర్నింగ్ సెంటర్స్ స్థాపించిందని మలబార్ గ్రూప్, వీటి ద్వారా వీధి బాలలకు ప్రాథమిక విద్య మరియు పోషకాహారాన్ని అందిస్తోందని 32,000 మందికి పైగా పిల్లలు ఈ సెంటర్లలో చేరగా, 9,000 మంది బాలలు అధికారికంగా నిర్వహించే పాఠశాలల్లో చేర్పించబడ్డారు. 'థానల్' అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ ప్రాజెక్ట్ నిర్వహించబడుతోంది. అంతేకాకుండా, 1,14,000 మంది బాలికలకు వారి విద్యాభ్యాసానికి మద్దతుగా స్కాలర్షిప్స్ మంజూరు చేయబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ లయన్ క్లబ్ జిల్లా గవర్నర్ మాటూరి మంగతాయారు, అలియన్స్ క్లబ్ అధ్యక్షురాలు కవిత, షోరూండైరెక్టర్ ఇషాం మహమ్మద్ అలీ, షోరూం మేనేజర్ వెంకటలక్ష్మి పతి, మార్కెటింగ్ మేనేజర్ ఎర్రంశెట్టి అయ్యప్ప, మార్కెటింగ్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ లు ఉన్నమట్ల నరసన్న ,పిల్లి విగ్నేష్ మరియు షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా యుగపురుషుడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**తాళ్లపూడి, మే28, ప్రజాజ్యోతి న్యూస్** తాడిపూడి గ్రామంలో యుగపురుషుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తి శేషులు నందమూరి తారక రామారావు జయంతి ని టీడీపీ నాయకులు నామా.కొండబాబు యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ముందుగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిచారు జిల్లా తెలుగు యువత నాయకులు నామా.సురేంద్ర కుమార్, సిద్ధన రాధాకృష్ణమాట్లాడుతూ అధికారం అన్నది అనుభవించడానికి కాదు, ప్రజలకు సేవ చేయడానికి అన్న మానవీయ సిద్ధాంతాన్ని తొలిసారిగా రాజకీయాల్లోకి, పాలనలోకి తెచ్చి ఆచరించి చూపిన మహనీయుడు ఎన్టీఆర్ , అప్పటివరకు ఓటు బ్యాంకులుగాపరిగణించబడిన పేదల కడుపులోని ఆకలిని, బతుకులోని కష్టాలని తొంగిచూసినతొలిరాజకీయనాయకుడు ఎన్టీఆర్. ప్రతి తెలుగువాడు గర్వించేలా సినీ, రాజకీయ రంగాలలో ఒక అసాధారణ చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ సామాన్యుడిగా జన్మించి అసామాన్య చరిత్రను సృష్టించిన మహనీయుడు ఎన్టీఆర్ జనంలో రాజకీయ చైతన్యానికి నాంది పలికి, తెలుగువారి జీవనగతినే మార్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ సంస్కరణల ద్వారానే ఎందరో పేదలకు న్యాయం జరిగిందన్నారు. ఆస్తిలో ఆడపిల్లకు సమాన హక్కు , రెండు రూపాయలకే కిలో బియ్యం , మండల వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజా రంజకమైన పాలన అందించిన నాయకుడు, తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టి పేదవారికి కూడు, గూడు, బట్ట ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారనీ సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారు అని ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు ఎన్టీఆర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీఅధ్యక్షులు తిరుమలశెట్టి. సత్యనారాయణ, అయ్యప్ప, అక్కబత్తుల లక్ష్మణ్ కుమార్,వీర వెంకటరావు,సాయి, శ్రీధర్, %ఎ%తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు

## యోగాంధ్ర పై తుగ్గలిలో ర్యాలీ



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలిలో యోగాంధ్రపై ఎంపీపీ రామాంజనమ్మ,ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి బుధవారం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విశ్వమోహన్ మాట్లాడుతూ మే 21 నుండి జూన్ 21 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలన్నారు. అదేవిధంగా యోగా అందరిలో పాల్గొనే వారు సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## కడప మహానాడు సభలో పాల్గొన్న తుగ్గలి మండల టిడిపి నాయకులు



**ప్రజాజ్యోతి తుగ్గలి** తుగ్గలి గ్రామం నుండి కడపలో మూడు రోజులపాటు నిర్వహించనున్న టిడిపి మహానాడు కార్యక్రమానికి తుగ్గలి గ్రామం నుండి తుగ్గలి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, తుగ్గలి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎడవల్లి తిమ్మప్ప, తుగ్గలి మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్, గిరి గట్ల బోలా రంగస్వామి, రాతన మాజీ ఎంపీటీసీ మారెప్ప, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లి, కడప మహాసభకు పాల్గొన్నారు,

## రాష్ట్రవ్యాప్తంగా జరిగే ధర్నా జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ విడుదల

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నబి రసూల్
సిపిఐ కార్యదర్శి సుల్తాన్



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి లో అంబేద్కర్ విగ్రహం దగ్గర జూన్ రెండో తారీకు జరిగే గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెట్లు పేద ప్రజలకు ఇవ్వాలని సూపర్ సిక్స్ అమలుచేయాలని జరిగే ధర్నాకు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే ధర్నా జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నబి రసూల్ సిపిఐ మండల కదమకుంట్ల సర్పంచ్ మస్తాన్ బి కార్యదర్శి సుల్తాన్ వేసా కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి వి నాగరాజు మండల కార్యదర్శి బాబాఫేక్రుద్దీన్ సిపి ఐ మాబు పీరా పాల్గొనడం జరిగింది

## తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు




గుంతకల్లు మే 28 (ప్రజా జ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ ఎస్.రమాదేవి ఆధ్వర్యంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడమై నది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామి, సి ఎస్ డి టి. సుబ్బలక్ష్మి, విఆర్వో లు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహెూన్నత నేత ఎన్టీఆర్


ఘనంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి



**బేతంచెర్ల: మే 28,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల పట్టణంలోని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జయంతిని బుధవారం నగర పంచాయతీ కార్యాలయంలో పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ తమ సిబ్బందితో ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా ఆయన జయంతిని నిర్వహించారు. అనంతరం నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ.... అధికారం అన్నది అనుభవించడానికి కాదు ప్రజలకు సేవ చేయడానికి అన్న మానవీయ సిద్ధాంతాన్ని తొలిసారిగా రాజకీయాల్లోకి పాలనలోకి తెచ్చి ఆచరించి చూపిన మహానీయుడు నందమూరి తారక రామారావు అప్పటివరకు ఓటు బ్యాంకులకు పరిగణించబడిన పేదల కడుపులోని ఆకలిని , బతుకులోని కష్టాలని తొంగు చూసిన తొలి రాజకీయ నాయకుడు ఎన్టీఆర్ ప్రతి తెలుగువాడు గర్వించేలా సినీ రాజకీయ రంగాల్లో ఒక అసాధారణ చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ విశ్వవిఖ్యాతిని ఆదర్శాలను సామాన్యుడిగా జన్మించి అసమాన్య చరిత్రను సృష్టించిన మహానీయుడు ఎన్టీఆర్ జనంలో రాజకీయ చైతన్యానికి నాంది పలికి తెలుగువారి జీవన గతిని మార్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆస్తిలో ఆడపిల్లలకు సమాన హక్కు రెండు రూపాయలకే కిలో బియ్యం మండల వ్యవస్థ ఏర్పాటు చేసిన ప్రజారాజ్యకమైన పాలన అందించిన నాయకుడు తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. పేదవారికి గూడు ,కూడు, ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి ఆచరించి చూపారు. ఇలాంటి మహెూన్నతమైన వ్యక్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా బేతంచర్ల పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ అన్నారు.

# ప్రతిభకు పదును పెట్టేందుకే మోడల్ డీఎస్సీ

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్



**బద్వేల్ మే 28 (ప్రజా జ్యోతి న్యూస్)** డీఎస్సీ అభ్యర్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించడంతోపాటు, పరీక్షల పట్ల ఉండే భయాన్ని పోగొట్టేందుకు మోడల్ డీఎస్సీ ఎంతగానో ఉపయోగపడుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బద్వేలులోని గౌతమ్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మోడల్ డీఎస్సీ పరీక్ష కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో డీఎస్సీ పరీక్షలు జరగనున్న సందర్భంలో డీఎస్సీ పరీక్షల పట్ల అవగాహన కల్పించేందుకు, డీఎస్సీ అభ్యర్థులకు ఒత్తిడిని తగ్గించేందుకు డివైఎఫ్ఐ మోడల్ పరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పరీక్షలు డిఎస్సి అభ్యర్థుల మెదడుకు మరింత పదును పెట్టి వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపయోగపడ తాయన్నారు. ఇలాంటి మోడల్ పరీక్షలలో పాల్గొనడం ద్వారా డీఎస్సీ పరీక్షల పట్ల సంపూర్ణమైన అవగాహనను పెంపొందిం చుకోవచ్చున్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని చక్కగా సద్విని యోగపరచుకోవడంతోపాటు, పరీక్షల వరకు ఉన్న సమ యాన్ని వృథాపరచకుండా ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. డీఎస్సీ పోటీలో నెగ్గి ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన తర్వాత ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకునేందుకు, పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ డివైఎఫ్ఐ గతంలో కూడా పలు పోటీ పరీక్షల సందర్భంగా ఇలాంటి మోడల్ పరీక్షలను నిర్వహించిందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ, అధ్యాపకుడు, ఎన్నో పోటీ పరీక్షలకు మెటీరియల్ రూపొందించిన డాక్టర్. కె.ఎస్.లక్ష్మణరావు గారిచే తయారు చేయించిన ప్రశ్న పత్రాన్ని మోడల్ పరీక్ష గాని నిర్వహించడం అభినందనీయమన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రణాళికాబద్ధంగా చదివితే లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చున్నారు. డివైఎఫ్ఐ యువజన సంఘం నిరుద్యోగ సమస్యలు పరిష్కారానికి పోరాటాలే కాకుండా ఇలాంటి మోడల్ టెస్టులు నిర్వహించి నిరుద్యోగ యువకులను ప్రోత్సహించడం మంచి పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్.కె.ఆదిల్, పట్టణ ఉపాధ్యక్షులు ఎస్.ప్రవీణ్ కుమార్, సి.సుధాకర్ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరోనా మహమ్మారిని కట్టడి చేయుటకు ప్రభుత్వ వైద్యశాలలను పటిష్ట పరచాలి

ఆస్పత్రిని పరిశీలించిన సిపిఐ నాయకులు జగదీష్



**గుంతకల్లు మే 28 (ప్రజాజ్యోతి):** కరోనా మహమ్మారి ని కట్టడి చేయుటకు ప్రభుత్వ వైద్యశాలలను పటిష్ట పరచాలని, హాస్పిటల్ నందు ఉన్న సిబ్బంది మరియు డాక్టర్ల ఖాళీలను భర్తీ చేయాలని, గుంతకల్లు హాస్పిటల్ నందు ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ డిమాండ్ చేశారు. సందర్భంగా బుధవారం గుంతకల్లు ఏరియా ప్రభుత్వ వైద్యశాలను సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ హాస్పిటల్ నందు ఒకే పడకలో ఇద్దరు పేషంట్లని పెట్టిన దృశ్యం, ఎక్రే ప్లాంట్ దగ్గర పేషంట్లను పెట్టి ,ఎక్సరే కిరణాలు పడి వారి ఆరోగ్యం మరింత క్షీణించే విధంగా ఉన్న దృశ్యము మరియు 100 పడకలున్న వైద్యశాల నందు కేవలం 50 పడకల మాత్రమే ఉపయోగం లో పెట్టడం, తక్కిన వాటిని వాడకుండా మూలన పడేయడం మా పరిశీలనలో బయటపడ్డాయని,ప్రభుత్వము ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని ,ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేస్తే, వాటిని నీరు కారుస్తూ హాస్పిటల్ నందు పనిచేసే కొంతమంది సెక్యూరిటీ గార్డ్స్, నర్సులు, ప్రైవేట్ ,కార్పొరేట్, వైద్యశాలకు పోతే మెరుగైన వైద్యం లభిస్తుందని ప్రచారం చేస్తున్న దాన్ని ఇక్కడ తెలుసుకోవడం జరిగిందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామ ని ప్రభుత్వం కోట్లాది రూపాయలు ప్రజా సొమ్ము ఖర్చుపెట్టి హాస్పిటల్ ను నిర్మించి పేషంట్లకు కావాల్సిన మందులన్నీ సప్లై చేస్తూ ఉంటే కార్పొరేట్, ప్రైవేట్,హాస్పిటల్స్ ఇచ్చే కమిషన్లకు కక్కృతిపడి పేషెంట్లను పక్కదారి పట్టిస్తు న్నారని విమర్శించారు. అనంతపురం జిల్లాలో ఆర్ ,డి, టి ,సంస్థ ఉచిత వైద్యం అందిస్తూ,రోగులతో సిబ్బంది మమేకమై నాణ్యమైనవైద్యం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని,దాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ హాస్పిటల్ లోని సిబ్బంది విధులు నిర్వహించాలని కోరారు. గుంతకల్లు హాస్పిటల్ లో నిపుణులైన డాక్టర్లను డిప్యూటేషన్ పైన ఇతర ప్రాంతాలకు పంపుతున్నారు. ఇక్కడ గుండె పరీక్షలు చేసే కార్డియాలజీ డాక్టర్లు లేరు. అంబులెన్స్ లులేవు. 28 మంది నర్సులు ఉండాల్సిన చోట కేవలం పదిమంది నర్సులు ఉన్నారని,అన్ని వ్యాధులకు నిపుణులైన డాక్టర్లను నియమించి శాస్త్ర చికిత్సలు చేయాల్సిన వంద పడకల హాస్పిటల్ ను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ విధానాలు సరైనవి కావని ప్రస్తుతం వచ్చిన కరోనా వల్ల ప్రాణాంతకం కాకపోయినా, ఆ వ్యాధి విస్తరించకుండా వైద్యం అందించడానికి ప్రభుత్వ వైద్యశాలలన్నిటిని పటిష్ట పరచాలని,అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డ్స్ కు కాంట్రాక్ట్ వర్కర్లకు నెలనెలా వేతనాలు చెల్లించుటకు తగిన బడ్జెట్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని జగదీష్ కోరారు. గుంతకల్లు హాస్పిటల్ లో ఐ,ఓ,సీ డిపార్ట్మెంట్ వారు ఉచితంగా ఇచ్చిన బెడ్ కవర్లు, బెడ్ షీట్లు పేషెంట్లకు అందజేయకుండా ఉన్న డాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలన బృందంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ తో పాటు జిల్లా సిపిఐ నాయకుడు గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి మహమ్మద్ గౌస్, రూరల్ మండల కార్యదర్శి రాము రాయల్,సహాయ కార్యదర్శి రామాంజనేయులు, పట్టణ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రసాద్,నూర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పదవి కాదు బాధ్యత అన్న ఎన్టీఆర్ సూత్రాన్ని మనసారా పాటిస్తున్నాం - నరేంద్ర వర్మ


**జాతిని మేల్కొలిపిన యుగపురుషుని జయంతి, ఉద్యమ జ్వాలలతో సాగిన మహానాడు....**

**ఎన్టీఆర్ ఆశయాలే మా దారిదీపం.... ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు...**



**బాపట్ల మే 28 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కడపలో నిర్వహించిన మహానాడు సభలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన నందమూరి తారక రామారావు102వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు ఎన్టీఆర్ జయంతి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే పండుగరోజు అని నరేంద్ర వర్మ తెలిపారు పేదలకు సంక్షేమాన్ని ఆడబిడ్డలకు హక్కును రైతులకు భరోసాను అందించిన ఎన్టీఆర్ సేవలను ఆయన కొనియాడారు ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే ఎన్టీఆర్ నినాదం తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు చరిత్రను మలచిన మహానాయకుడిగా ఎన్టీఆర్‌కి మరొక్కసారి గౌరవప్రదంగా నివాళులర్పించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో బాపట్ల నుంచి టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి ఆదాయం లెక్కింపు



**బేతంచెర్ల: మే 28,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో ఎర్రమల కొండల్లో గలగల పారే సెలయేరు ప్రకృతి అందాల నడుమ స్వయంభుగా వెలిసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకల ఉండి లెక్కింపు బుధవారం దేవదాయ శాఖ అధికారి జనార్ధన్ పర్యవేక్షణ , ఆలయ ఈవో ,ఉప కమిషనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో 62 రోజులకు సంబంధించి హుండీ లెక్కింపు చేపట్టారు.రూ:67,09,930 నగదు ,40.60 మిల్లి గ్రాముల బంగారం , ఒక కేజీ 900 గ్రాముల వెండి వచ్చినట్లు ఉప కమిషనర్ రామాంజనేయులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, జయ కృష్ణ , పోలీస్ కానిస్టేబుల్స్ శ్రీనివాసులు , తిరుమలయ్య , తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు పురపాలక సంఘం ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 102 వ జయంతి



**గుంతకల్లు మే 28 (ప్రజాజ్యోతి):** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ సృష్టికర్త, పద్మశ్రీ డాక్టర్ స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర అధికారిక వేడుకగా ప్రకటించడంతో గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం మరియు ఎన్టీఆర్ సర్కిల్ నందుల ఎన్టీఆర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి వేడుకగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, ఎమ్మార్వో రమాదేవి,ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,కాంట్రాక్టర్ గోపాల్ మరియు అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతగిరిలో ఘనంగఎన్టీ.ఆర్ వేడుకలు నిర్వహించినతెలుగుదేశం పార్టీ మండల నాయకులు.



**అనంతగిరి మే 28. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్.శంకర్.** స్వర్గీయ నందమూరి తారక రామారావు 102.వ జయంతి వేడుకలను అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి భీమరాజు. పొండోయ్జు గన్. వంజరపుశంకరరావు. సమరెడ్డి గురువులు.మోషే రంజిత్. పాంగి భీమన్న. జన్ని చిట్టిబాబు. బిడ్డ మహేష్. కొండలరావు ల ఆధ్వర్యంలో బుధవారం నాడు అనంతగిరిలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఎన్టీ.ఆర్ చిత్రపటానికినాయకులు పూల. మాలవేసి అన్న ఎన్టీ.ఆర్. జ్ఞాపకాలను స్మరించుకుంటూ జై. ఎన్టీ.ఆర్.జై ఎన్టీ.ఆర్ అంటూ నినాదాలు చేసి కేక్ కట్ చేసి ఒకరికి.ఒకరు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు భీమరాజు శంకర్రావు మహేష్ లు మాట్లాడుతూ అన్న ఎన్టీ.ఆర్ జయంతి వేడుకలు మండల కేంద్రమైన అనంతగిరిలో ఎన్టీఆర్ అభిమానుల సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని. బడుగు. బలహీన వర్గాలఅభివృద్ధి కోసం అన్న ఎన్టీ.ఆర్.. తెలుగుదేశం పార్టీ స్థాపించి అనే క సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకున్నారని. అలాంటి మహానుభావుడు ఎన్ని జన్మలెత్తినా భూమ్మీద దొరకరని నాయకులు అన్నారు.ఈరోజు గిరిజనప్రజలు మూడు పూటలా కడుపునిండా తిండి. తింటున్నారంటే ఆ మహానుభావుడు చలవేనని. నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీను. సమరెడ్డి బాబి. అప్పన్న. పార్టీ అభిమానులు. పార్టీ కార్యకర్తలు. నాయకులు పాల్గొన్నారు

## పామిడి మండల కేంద్రంలో యోగాంధ్ర కార్యక్రమం



**పామిడి మే 28 ప్రజా జ్యోతి న్యూస్:** పామిడి మండల కేంద్రంలో యోగాంధ్ర కార్యక్రమం పట్టణంలోని సరస్వతీ విద్యా మందిరం నందు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పామిడి మండల తాసిల్దార్ శ్రీధర్ మూర్తి మరియు,ఎంపీడీవో తేజోశ్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తేజోష్ణ మాట్లాడుతూ ఈ యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని జయప్రదం చేయాలన్నారు.

## అమీనాబాద్ లో ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు



ప్రజా జ్యోతి తుగ్గలి తుగ్గలి మండలం పరిధిలోనే అమీనాబాద్ గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 102 జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ బైరాపు విజయలక్ష్మి, సర్పంచ్ గౌరవ సలహాదారుడు బైరాపు మధుబాబు చౌదరి లు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి జయంత్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా అయిన వెంటనే పేదలకు రెండు రూపాయలు కిలో బియ్యం పథకం అమలు చేసి పేదల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అలాగే మహిళలకు ఆస్తి హక్కు చట్టం, స్థానిక సంస్థ ఎన్నికలలో ఎస్సీ ఎస్టీ బీసీలకు ప్రాతినిధ్యం కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే అని వారు పేర్కొన్నారు. అంతేకాక అన్ని వర్గాల ప్రజలలో రాజకీయ చైతన్యం కూడా ఎన్టీఆర్ తీసుకొచ్చారని వారు పేర్కొన్నారు .అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమా నాయుడు, సతీష్ చౌదరి స్థానిక టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేల్ పురపాలక కార్యాలయం నందు యన్. టి.ఆర్ జయంతి వేడుకలు



బద్వేల్ మే 28 (ప్రజా జ్యోతి న్యూస్) స్థానిక పురపాలక కార్యాలయం నందు యన్.టి.ఆర్.జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు, ప్రజలకు చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు ఎన్టీఆర్ జీవితం ప్రతిరూపం -తుషార్ డూడి ఐపీఎస్...


ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ....



బాపట్ల మే 28 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) తెలుగు ప్రజల హృదయాల్లో అమరమైన నాయకుడు, మహానటుడు నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ తెలుగు ప్రజల మనసుల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారు. ఆయన నటనతోనే కాదు, రాజకీయాల్లో ప్రవేశించి సామాన్య ప్రజల అభివృద్ధి కోసం సాగించిన సేవలు మర్చిపోలేనివి అని పేర్కొన్నారు ఎన్నో విప్లవాత్మక పాలనా సంస్కరణల ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారు క్రమశిక్షణ, కృషి, ప్రజాప్రేమకు ఎన్టీఆర్ జీవితం జీవంతత దర్పణం ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ పాత్రను నిబద్ధతతో నిర్వహించాలి అని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో ఆర్ఐ మౌలుద్దీన్, సిఐ శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.


## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన

గొంప వారి వివాహ వేడుకలో పాల్గొన్న మురళిరాజు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు (ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు) ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో గొంప రాజుబాబు కుమారుడు వీరబాబు వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %ఁ% నరసాపురం పార్లమెంటు పరిశీలకులు%ఁ% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో పత్తిపాడు మండలం వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు కిల్లాడి బాబ్జి ,కోలా తాతబాబు ,బావ్యల దొరబాబు కోన బాబ్జి ,గోసగాని రామకృష్ణ ,మందపల్లి కొండబాబు ,మందపల్లి రాజుబాబు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



బద్వేల్ మే 28 (ప్రజా జ్యోతి న్యూస్) ఈరోజు బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం మంగన పల్లె గ్రామానికి చెందిన అంబవరం లక్ష్మిరెడ్డి, కొండమ్మ గార్ల కుమారుడు సూర్యనారాయణ రెడ్డి గారి వివాహ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, కాశినాయన మండల కన్వీనర్ హనుమంతు రెడ్డి, పార్టీ నాయకులు రమణారెడ్డి, సర్పంచ్ గురయ్యా, రమణారెడ్డి, యూత్ లీడర్ చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్ బాగోతం బట్టబయలు

రెవెన్యూ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ లీలలు
మహిళా ఉద్యోగులతో అసభ్యకర ప్రవర్తన
బాత్రూం లో మహిళా ఉద్యోగుల వీడియోలు చిత్రీకరణ
స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన ఉద్యోగిని
ఉద్యోగిని పిర్యాదు మేరకు కేసు నమోదు
కంప్యూటర్ ఆపరేటర్ ఫోన్ స్వాదీనం

పొందూరు , (ప్రజా జ్యోతి న్యూస్ : మహిళలపై రోజురోజుకీ లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ కామాంధులు రెచ్చిపోతున్నారు. లైంగిక వేధింపులకు గురి చేయడం తో పాటు అంతర్గత వీడియోలు చిత్రీకరిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు. ఇటువంటి సంఘటన పొందూరు మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం చోటు చేసుకుంది. ఎన్నో ఏళ్లుగా రెవెన్యూ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ గా ఓ వ్యక్తి విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం నాడు మండలం ఓ సచివాలయంలో వీఆర్వో గా విధులు నిర్వహిస్తున్న మహిళ రెవెన్యూ కార్యాలయంలో ఉన్న బాత్రూం వినియోగించుకున్న సమయంలో అంతర్గత వీడియోలను చిత్రీకరించాడు.దీంతో ఆ మహిళ అతని పై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది.. ఆమె పిర్యాదు స్థానిక ఎస్ . ఐ సత్యన్నారాయణ కేసు నమోదు చేసి కంప్యూటర్ ఆపరేటర్ వద్ద నుండి ఫోన్ స్వాదీనం చేసుకున్నారు. ఈ విషయం పై మహిళ తహసీల్దార్ కు తెలియజేయగా ఆయన కంప్యూటర్ ఆపరేటర్ ను పిలిచి విచారించారు. ఈ సంఘటన పై మహిళా ఉద్యోగి తో పాటు తహసీల్దార్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకూడదని న్యాయం జరగాలని కలెక్టర్ కు పిర్యాదు చేశారు. కలెక్టర్ కు పిర్యాదు చేయడం తో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అతనిని కలెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేశారు. దీంతో అతని భాగోతం బట్ట బయలు కావడంతో గతంలో తమకు కూడా ఇలానే వేధింపులకు గురి చేశాడని పలువురు మహిళా ఉద్యోగినులు తెలియజేశారు. దీంతో అతని పై కఠిన చర్యలు తెలుసుకోవాలని వీఆర్వో తో పాటు పలువురు ఉద్యోగినులు డిమాండ్ చేశారు. ఆమె పిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్. ఐ సత్యన్నారాయణ తెలిపారు.

## చట్టబద్ధంగా బాలల ఆశ్రమాల నిర్వహణకు పర్యవేక్షణ కల్పించండి

సీసీఐఆర్సీ జిల్లా కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు....
లైసెన్సుల పునఃపరిశీలనకు అధికారులకు ఆదేశాలు....
అనాథ శిశువులకు దత్తత ద్వారా భద్రమైన భవిష్యం కల్పించాలి....
కలెక్టర్ జె వెంకట మురళీ....



బాపట్ల మే 28 (ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) బాలల ఆశ్రమాలు, సంరక్షణ కేంద్రాలు చట్టబద్ధంగా నడిచేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సిసిఐఆర్సి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలల సంరక్షణ ప్రభుత్వ ప్రాధాన్యత కలిగిన అంశమని, ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 23 బాలల ఆశ్రమాలు, సంరక్షణ కేంద్రాలు ఉండగా, వాటి లైసెన్సుల పునరుద్ధరణకు సంబంధించిన దస్త్రాలను పూర్తిగా పరిశీలించాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో విచారణ చేసిన అధికారుల నివేదికలను కమిటీ సమగ్రంగా సమీక్షించాలని సూచించారు. ఆశ్రమాల్లో మౌలిక వసతులు, సిబ్బంది నైపుణ్యం, అందిస్తున్న సేవలు తదితర అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. తగిన ప్రమాణాలను పాటించే కేంద్రాలకు మాత్రమే లైసెన్సులు మంజూరు చేయాలని సూచించారు. శిశు గృహాల్లో ఆశ్రయం పొందుతున్న అనాథ శిశువులను దత్తత ప్రక్రియ ద్వారా కుటుంబాల్లో చేర్చే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఇందుకోసం సిడబ్ల్యూసి అనుమతులను పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.బాలల హక్కులు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అన్నారు కలెక్టర్. అధికారులు తమ బాధ్యతను నిష్పక్షపాతంగా, సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జువెనైల్ జస్టిస్ సంక్షేమ ప్రొబేషన్ అధికారిని సౌందర్య, పీడబ్ల్యూడీ రాధామాధవి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, డీసీపీఓ పురుషోత్తమరావు, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రపై స్పీడ్ పెంచండి... కలెక్టర్

యోగాంధ్ర సభ్యత్వ నమోదు లక్ష్యాలు పూర్తి చేయాలి...
కలెక్టర్ వెంకట మురళి అధికారులకు సూచన....



బాపట్ల మే 28 (ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) యోగాంధ్రలో సభ్యత్వ నమోదు లక్ష్యాలను అధికారులు సమర్థంగా నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు . బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూన్ 21వ తేదీన మెగా యోగా డే పురస్కరించుకుని జిల్లాలో 6.31 లక్షల సభ్యులను నమోదు చేయాలని లక్ష్యం నిర్దేశించామని తెలిపారు. ఇప్పటివరకు 1.21 లక్షల మంది మాత్రమే సభ్యులుగా నమోదు అయిన నేపథ్యంలో, మిగిలిన లెవెల్స్లో వేగంగా నమోదు కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

ట్రైనర్ల శిక్షణలు వేగంగా పూర్తిచేయాలని, ప్రతి సచివాలయ సిబ్బంది కనీసం 300 మంది సభ్యులను చేర్చాలని తెలిపారు. యోగా శిక్షణలు పట్టణాల్లో, గ్రామాల్లో ప్రతిరోజూ నిర్వహించాలని, అలాగే కార్యక్రమాల ఫోటోలు, సమాచారం యోగాంధ్ర వెబ్సైట్లో ఉదయం 8:30 నుంచి 9:30 మధ్యలో అప్లోడ్ చేయాలన్నారు. 31వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ ప్రారంభించాలని, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. బ్యాంకుల నుంచి 30వ తేదీన నగదు డ్రా చేయాలన్నారు.

## మహిళల భద్రతకు శక్తిగా - శక్తి బృందాల పటిష్ట గస్తీ

బాటలో శక్తి - మహిళల రక్షణకు పటిష్ట చర్యలు...
శక్తి బృందాల ముట్టడి -రద్దీ ప్రదేశాల్లో భద్రతకు కవచం...
చెప్పండి 79934 85111 - మీ భద్రతకు శక్తి సిద్ధం...
గమనించండి శక్తి బృందాలు మీకు అండగా...
బాపట్ల పోలీసుల శక్తి దాడులు - మహిళల కోసం ముందుండే నడక...



బాపట్ల మే 28 (ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) బాపట్ల జిల్లా పోలీస్ విభాగం మహిళల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని శక్తి బృందాల ద్వారా గస్తీ చర్యలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ప్రతి సబ్ డివిజన్ పరిధిలో శక్తి బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రస్తుతం జిల్లాలో నాలుగు శక్తి బృందాలు విధుల్లో ఉన్నాయి. ఈ బృందాలు బుధవారం రోజున రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర రద్దీ ప్రదేశాల్లో గస్తీ నిర్వహించాయి. మహిళల భద్రతకు సంబంధించిన శక్తి యాప్ మరియు శక్తి వాట్సాప్ నెంబర్: 79934 85111 గురించి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాయి. మహిళలు ఆపదలో ఉన్నప్పుడు ఈ నెంబరుకు వీడియో కాల్, సాధారణ కాల్ లేదా సందేశం పంపినట్లయితే, కమాండ్ కంట్రోల్ రూమ్కు సంకేతాలు వెళ్లి వెంటనే స్పందన లభిస్తుందని అధికారులు తెలిపారు. ఈ నెంబర్ 24/7 అందుబాటులో ఉండడంతో మహిళలు ధైర్యంగా ప్రయాణించవచ్చని శక్తి బృందాలు స్పష్టం చేశాయి. సాంకేతికత సహాయంతో మహిళల భద్రతకు బాపట్ల పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని జిల్లా పోలీసులు పేర్కొన్నారు.

## ప్రజల మనసుల్లో నిలిచిపోయిన మహానేత ఎన్టీఆర్

ఆయన స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలి....
జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి....



బాపట్ల మే 28 (ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) తెలుగు ప్రజల హృదయాలలో స్థిరస్థానమున్న మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతిని బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ రైతు కుటుంబంలో జన్మించి నటన రాజకీయాల్లో గొప్ప విజయాలు సాధించిన మహోన్నత వ్యక్తి పేదల కోసం ఆవిష్కరించిన పథకాలు, ప్రజలలో నూరిపోసిన ధైర్యం ఆయన గొప్పతనానికి నిదర్శనం. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలు నిర్వర్తించాలి అని కలెక్టర్ పేర్కొన్నారు అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు కార్యక్రమంలో జిల్లా అధికారులు గంగాధర్ గౌడ్ ప్రభాకర్ రాధా మాధవి, డా, విజయమ్మ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## తడి భూముల పరిరక్షణ బాధ్యత అధికారులదే.... జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి....



బాపట్ల మే 28 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) తడి భూములు, వాటి పరిసరాల్లోని పర్యావరణాన్ని సంరక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు బుధవారం బాపట్ల కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన తడి భూమి సంరక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు జలవనరులను అందించాలంటే తడి భూముల పరిరక్షణ తప్పనిసరి అని అన్నారు.జిల్లాలో మొత్తం 601 తడి భూములు ఉన్నాయని, వీటిలో రెవిన్యూ, అటవీ, మత్స్య, పంచాయతీ, జల వనరుల శాఖ పరిధుల్లోని చెరువులను వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించరాదని స్పష్టం చేశారు. తడి భూముల వద్ద రసాయనాల వినియోగం, చెత్త వేయడం, ఆక్వా సాగు, ప్రాసెసింగ్ యూనిట్లు నిషేధితమని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పక్కదిందగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సముద్రతీర ప్రాంతాల్లో మడ అడవుల పెంపకం, తడి భూముల పరిరక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అటవీశాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి వినోద్ కుమార్, ఇతర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిజినెస్

### మళ్లీ తగ్గిన బంగారం ధర..



పసిడి ధర గణనీయంగా పెరుగుతూ రికార్డ్ స్థాయికి చేరుకుంది. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బంగారం కొనాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ, గత కొన్ని రోజులుగా మళ్లీ బంగారం ధరలు నేల చూపులు చూస్తున్నాయి. మెల్లి మెల్లిగా పసిడి పరుగులు తగ్గించుకుంటూ కిందకు దిగి వస్తోంది. మన దేశంలో బంగారానికి ఎప్పుడూ డిమాండ్ ఎక్కువే.. ఇక పండుగలు, పెళ్లిళ్లు, ప్రత్యేక రోజులు ఇలా శుభకార్యం ఏదైనా సరే..చాలా మంది గోల్డ్ కొనుగోలు చేస్తుంటారు. అందుకే ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకుంటున్న రెండో దేశంగా భారత్ రికార్డులు సృష్టిస్తోంది. అయితే, ఇటీవలి కాలంలో బంగారం ధరలు భగ్గుమంటున్నాయి.. పసిడి ధర గణనీయంగా పెరుగుతూ రికార్డ్ స్థాయికి చేరుకుంది. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బంగారం కొనాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ, గత కొన్ని రోజులుగా మళ్లీ బంగారం ధరలు నేల చూపులు చూస్తున్నాయి. మెల్లి మెల్లిగా పసిడి పరుగులు తగ్గించుకుంటూ కిందకు దిగి వస్తోంది. భారతదేశం బులియన్ మార్కెట్లో బంగారం ధరలు వరుసగా రెండో తగ్గాయి. ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,747లు కాగా, అదే 22 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.8,934లుగా ఉంది. ఇకపోతే, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,310లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,690, 24 క్యారెట్ల ధర రూ.95,650 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల రేటు రూ.95,500 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా 4ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,340, 24 క్యారెట్ల ధర రూ.97,470 గా ఉంది.

### ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు భారీ దెబ్బ




ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఒజిఎల్)కు మహారాష్ట్ర రవాణా శాఖ ఊహించని షాక్ ఇచ్చింది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు ఇచ్చిన 5,484 ఎలక్ట్రిక్ బస్సుల టెండర్‌ను రద్దు చేసింది. రూ.10 వేల కోట్ల విలువైన ఈ కాంట్రాక్టులో బస్సుల సరఫరాలో ఆలస్యం జరగడంతో ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ఆ రాష్ట్ర రవాణ శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. గడువులోగా బస్సులు డెలివరీ చేయకపోవడంతో టెండర్ రద్దు చేయాల్సి వచ్చిందని వెల్లడించారు. 2024 జనవరిలో ఒలెక్ట్రాతో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 2,000 బస్సులను డెలివరీ చేయాల్సి ఉందన్నారు. వీటితో ప్రజలకు సేవలందించాలనుకున్నామన్నారు. కానీ ఇప్పటి వరకు ఒలెక్ట్రా కేవలం 220 బస్సులను మాత్రమే అందించిందని ఓ వార్త సంస్థతో పేర్కొన్నారు. ''2025 మే వరకు కనీసం 1200 బస్సులను అందిస్తారని భావించాము. ఇంకెంత కాలం ఎదురు చూడాలి. ఇప్పటికే పలు సార్లు నోటీసులు జారీ చేశాము. కాంట్రాక్టు రద్దు కోసం లీగల్ సలహా తీసుకుంటున్నాము.' అని సర్నాయక్ వెల్లడించారు. మహారాష్ట్ర రవాణ శాఖ నుంచి భారీ కాంట్రాక్టు రద్దు అయ్యిందన్న వార్తలతో ఒలెక్ట్రా షేర్ భారీగా పతనమయ్యింది. ఇంట్రాడేలో ఏకంగా 14 శాతం క్షీణించి రూ.1,160 స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత కొంత కోలుకుని తుదకు 6.65 నష్టంతో రూ.1,255.90 వద్ద ముగిసింది. విద్యుత్ బస్సుల సరఫరాలో విఫలమైన ఒలెక్ట్రాకు ఏడు సార్లు షోకాజు నోటీసులు జారీ చేశారు. ఒప్పంద ఉల్లంఘనలు, ఆలస్యం కారణంగా సుమారు రూ.4 కోట్ల జరిమానాలు కూడా విధించారనే రిపోర్టులు ఆ కంపెనీ షేర్‌పై ప్రతికూలతను పెంచాయి.

# లక్ష రూపాయల్లో లక్షణమైన ఈవీ బైక్స్!



భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. పెరుగుతున్న పెట్రోల్ ధరల దెబ్బకు సగటు సామాన్యుడు ఈవీ వాహనాల వినియోగానికి ముందుకు వస్తున్నాడు. అయితే ఈ ఈవీ వాహనాల్లో చాలా మంది ఈవీ స్కూటర్లనే కొనుగోలు చేస్తున్నారు. కానీ తాజాగా మార్కెట్‌లో ఈవీ బైక్‌లు సరసమైన ధరల్లో లాంచ్ కావడంతో వాటి కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఏప్రిల్ 2025లో రిటైల్ గణాంకాల ఆధారంగా 58 శాతం వాటాతో ఈవీ మార్కెట్‌లో ద్విచక్ర వాహనాలు హల్‌చల్ చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలు, వాణిజ్య వాహనాలతో సహా మొత్తం ఈవీ విభాగం సంవత్సరానికి 17 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగం మొదటిసారిగా 1 మిలియన్ అమ్మకాలను సాధించింది. అలాగేసంవత్సరానికి 21 శాతం బలమైన వృద్ధిని చూసింది. ఈ విభాగంలో ఎలక్ట్రిక్ స్కూటర్లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. కానీ మార్కెట్లో ఆల్-ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు కూడా అందుబాటులో ఉన్నాయి. రివోల్ట్ మోటార్స్ ఆర్‌వీ1 మోటర్ బైక్ ధర రూ. 90,000గా ఉంటుంది. రివోల్ట్ మోటార్స్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ విభాగంలో అగ్రగామిగా ఉంది. ఈ కంపెనీ ఐదు ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను అందిస్తుంది. రివోల్ట్ ఆర్‌వీ1, రివోల్ట్ ఆర్‌వీ1o, రివోల్ట్ బ్లేజ్‌ఎక్స్, రివోల్ట్ ఆర్‌వీ400 బీఆర్‌జెడ్, రివోల్ట్ ఆర్‌వీ400. రివోల్ట్ మోటార్స్ లైనప్‌లో అత్యంత సరసమైన వాహనం అయిన రివోల్ట్ ఆర్‌వీ1 నిలుస్తుంది. ఈ బైక్ 2.2 కేడబ్ల్యూహెచ్ లిథియం-అయాన్ బ్యాటరీ సామర్థ్యంతో 2.8 కేడబ్ల్యూహెచ్ మోటారును కలిగి ఉంది. ఆర్‌వీ 12 గంటల 15 నిమిషాల్లో 0-80 శాతం ఛార్జ్ అవుతుంది. అలాగే ఓ సారి చార్జ్ చేస్తే 100 కి.మీ.లేజ్ ఇస్తుంది. ఈ కంపెనీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్, బ్యాటరీపై 5 సంవత్సరాలు లేదా 75,000 కి.మీ.ల వారంటీని అందిస్తోంది. అలాగే ఛార్జర్‌పై 2 సంవత్సరాల వారెంటీ అందిస్తుంది. ఒబెన్ రోర్ ఈజెడ్ ఈవీ బైక్ ధర రూ. 90,000గా ఉంది. ఒబెన్ రోర్ ఈజెడ్ బైక్ 2.6 కేడబ్ల్యూహెచ్ 3.4 కేడబ్ల్యూహెచ్, 4.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్స్ వస్తుంది. 2.6 కేడబ్ల్యూహెచ్ మోడల్ ధర రూ. 90,000. ఈ బైక్ 52 శ్రీన్‌ఎం టార్క్ తో 7.5 కేడబ్ల్యూహెచ్ అవుట్‌పుట్‌తో వస్తుంది. ఈబైక్ 95 కిలోమీటర్ల వేగతంతో దూసుకుపోతుంది. కేవలం 3.3 సెకన్లలో 0 - 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ బైక్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 110 కి.మీ పరిధిని అందిస్తుంది. ఈ బైక్‌ను 2 గంటల్లో 80 శాతం వరకు ఛార్జ్ అవుతుంది. ఈ బైక్‌కు 8 సంవత్సరాలు లేదా 80,000 కి.మీ క్లాస్-లీడింగ్ బ్యాటరీ వారంటీ ఉంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ ఈవీ బైక్ ధర రూ. 99,999గా ఉంది. ఈ బైక్ మూడు బ్యాటరీ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది. 2.5 కేడబ్ల్యూహెచ్, 3.5 కేడబ్ల్యూహెచ్, 4.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎంపికల్లో ఈ బైక్‌ను కొనుగోలు చేయవచ్చు. 2.5 కేడబ్ల్యూహెచ్ వెర్షన్ ఓ సారి చార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ అందిస్తుంది. అలాగే ఈ బైక్ 7 కేడబ్ల్యూ గరిష్ట శక్తిని అందుకుంటుంది. ఛార్జింగ్ విషయానికి వస్తే ఈ బైక్ 6.2 గంటల్లో 0 %-% 80 శాతం వరకు చార్జ్ అవుతుంది. ఈ బైక్ కేవలం 3.4 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఓలా ఎలక్ట్రిక్ ఈ బైక్‌కు 3 సంవత్సరాలు లేదా 50,000 కి.మీ బ్యాటరీ వారంటీని అందిస్తోంది.


### 13 శాతం పెరిగిన ఎన్ఎండీసీ లాభం

ప్రభుత్వ రంగంలోని ఎన్ఎండీసీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చక్కటి ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ కాలానికి కంపెనీ రూ.23,668 కోట్ల టర్నోవర్‌పై రూ.6,693 కోట్ల నికర లాభం ఆర్జించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే టర్నోవర్ 11 శాతం, నికర లాభం 13 శాతం పెరిగాయి. మార్చి 31తో ముగిసిన నాలుగో త్రైమాసికంలోనూ కంపెనీ రూ.7,444 కోట్ల టర్నోవర్‌పై రూ.1,496 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే టర్నోవర్ ఎనిమిది శాతం పెరిగినా, నికర లాభం నామమాత్రంగా రెండు శాతం మాత్రమే పెరిగింది. అయినా 2024-25 ఆర్థిక సంవత్సరానికి వాటాదారులకు ఒక్కో షేరుపై రూపాయి చొప్పున తుది డివిడెండ్‌గా చెల్లించాలని ఎన్ఎండీసీ బోర్డు సిఫారసు చేసింది. ఇంతకు ముందు చెల్లించిన రూ.2.3 మధ్యంతర డివిడెండ్‌ను కూడా పరిగణనలోకి తీసుకుంటే 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ ఒక్కో షేరుపై రూ.3.3 చొప్పున డివిడెండ్ చెల్లించినట్టవుతుంది. రూపాయి ముఖ విలువ ఉన్న ఒక్కో షేరుపై ఇది 330 శాతానికి సమానం.

एनएमडीसी
NMDC

## విండీస్‌తో తొలి వన్డే.. ఇంగ్లండ్ తుది జట్టు ప్రకటన..

# ఐపీఎల్ స్టార్లకు చోటు




భారతకాలమానం ప్రకారం రేపు (మే 29) సాయంత్రం 5:30 గంటలకు వెస్టిండీస్‌తో జరుగబోయే తొలి వన్డే కోసం ఇంగ్లండ్ తుది జట్టును ఇవాళ ?ప్రకటించారు. ఈ జట్టులో ఐపీఎల్-2025 స్టార్ త్రయం జోస్ బట్లర్ (గుజరాత్ టైటాన్స్), విల్ జాక్స్ (ముంబై ఇండియన్స్), జేకబ్ బేతెల్‌కు (ఆర్సీబీ) చోటు దక్కింది. వీరితో పాటు సీఎస్‌కే బౌలర్ జేమీ ఓవర్టన్ కూడా తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఈ సిరీస్‌లో ఇంగ్లిష్ జట్టుకు హ్యారీ బ్రూక్ నాయకత్వం వహిస్తున్నాడు. బట్లర్, బేతెల్, జాక్స్ ఐపీఎల్‌లో తమ జట్లు ప్లే ఆఫ్స్ ఆడాల్సి ఉన్నా లీగ్ మ్యాచ్‌లు పూర్తి కాగానే జాతీయ విధులకు హాజరయ్యారు. ఈ ముగ్గురు లీగ్ దశలో తమతమ జట్ల తరఫున అత్యుత్తమ ?ప్రదర్శనలు చేశారు. రేపు విండీస్‌తో జరుగబోయే మ్యాచ్‌లో జేమీ స్మిత్, బెన్ డకెట్ ఓపెనింగ్ చేస్తారు. వెటరన్ ఆటగాడు మూడో స్థానంలో, కెప్టెన్ బ్రూక్ నాలుగో స్థానంలో, బట్లర్, బేతెల్, జాక్స్, ఓవర్టన్ వరుసగా ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది స్థానాల్లో బరిలోకి దిగుతారు. గాయం కారణంగా ఐపీఎల్ ప్రారంభానికి ముందే వైదొలిగిన బ్రైడన్ కార్స్ కూడా ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహించిన జోఫ్రా ఆర్చర్ కూడా తొలుత ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఆర్చర్ ఐపీఎల్ సందర్భంగా గాయపడటంతో అతని స్థానంలో సాకిబ్ మహమూద్‌ను ఎంపిక చేసుకుంది ఇంగ్లిష్ మేనేజ్‌మెంట్. రేపటి మ్యాచ్‌కు అతను కూడా తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. మొత్తంగా చూస్తే, రేపు విండీస్‌తో తలపడబోయే ఇంగ్లిష్ జట్టు ఐపీఎల్ దూప్ జట్టుగా కనిపిస్తుంది.

**విండీస్‌తో తొలి వన్డే కోసం ఇంగ్లండ్ తుది జట్టు..**

బెన్ డకెట్, జేమీ స్మిత్, జో రూట్, హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), జేకబ్ బేతెల్, విల్ జాక్స్, జేమీ ఓవర్టన్, బ్రైడాన్ కార్స్, సాకిబ్ మహమూద్, ఆదిల్ రషీద్. ఇదిలా ఉంటే, రేపటి మ్యాచ్ కోసం? విండీస్ తుది జట్టును ప్రకటించాల్సి ఉంది. మూడు వన్డేలు, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం విండీస్ జట్టు ఇంగ్లండ్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో తొలుత వన్డే సిరీస్, ఆతర్వాత టీ20 సిరీస్ జరుగుతాయి. మే 29, జూన్ 3 తేదీల్లో వన్డేలు.. 6, 8, 10 తేదీల్లో టీ20లు జరుగనున్నాయి.

**పూర్తి జట్లు..**

వెస్టిండీస్: బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్, కీసీ కార్టీ, షాయ్ హోప్(%ఒ/ఎ%), అమీర్ జాంగూ, జస్టిన్ గ్రీవ్స్, రోస్టన్ చేజ్, మాథ్యూ ఫోర్డ్, అల్జారి జోసెఫ్, గుడకేష్ మోటీ, షమర్ జోసెఫ్, జెడియా బ్లేడ్స్, జ్యువెల్ ఆండ్రూ, జేడెన్ సీల్స్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్, షిమ్రాన్ హెట్‌మైర్

ఇంగ్లం?డ్: బెన్ డకెట్, జేమీ స్మిత్, జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్, జాకబ్ బెథెల్, విల్ జాక్స్, జేమీ ఓవర్టన్, బ్రైడాన్ కార్స్, ఆదిల్ రషీద్, సాకిబ్ మహమూద్, ల్యూక్ వుడ్, టామ్ బాంటన్, మాథ్యూ పాట్స్, టామ్ హార్ట్లీ

### మరోసారి తండ్రైన టీమిండియా క్రికెటర్




టీమిండియా క్రికెటర్ జయదేవ్ ఉనద్కత్ మరోసారి తండ్రి అయ్యాడు. అతని భార్య రిన్నీ కంతారియా ఈ నెల 18న మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని ఉనద్కత్ ఇవాళ (మే 28) సాయంత్రం సోషల్‌మీడియా వేదికగా వెల్లడించాడు. ఉనద్కత్, రిన్నీ 2021లో పెళ్లి చేసుకున్నారు. వీరికి 2023 డిసెంబర్‌లో జేడన్ (మగబిడ్డ) జన్మించాడు. 33 ఏళ్ల ఉనద్కత్ ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడాడు. ఈ సీజన్‌లో అతను 7 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీశాడు. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ లీగ్ దశలోనే నిష్క్రమించింది. ఉనద్కత్ రంజీల్లో సౌరాష్ట్ర జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తాడు. ఆ జట్టుకు అతను కెప్టెన్‌గానూ వ్యవహరిస్తున్నాడు. అతని సారథ్యంలో సౌరాష్ట్ర 2020లో రంజీ ట్రోఫీ గెలిచింది. ఇది ఆ జట్టుకు తొలి టైటిల్. 2010లో టీమిండియా అరంగేట్రం చేసిన ఉనద్కత్.. మధ్యలో చాలాకాలం జట్టులో స్థానం దక్కించుకోలేకపోయాడు. 15 ఏళ్లలో అతను టీమిండియా తరఫున 4 టెస్ట్‌లు, 8 వన్డేలు, 10 టీ20లు మాత్రమే ఆడాడు. ఇందులో 26 వికెట్లు తీశాడు. ఐపీఎల్‌లో ఉనద్కత్‌కు మంచి ట్రాక్ రికార్డు ఉంది. క్యాష్ రిచ్ లీగ్‌లోనూ 2010లోనే కెరీర్ ప్రారంభించిన ఉనద్కత్.. ఇప్పటివరకు వివిధ ఫ్రాంచైజీల తరఫున 112 మ్యాచ్‌లు ఆడి 110 వికెట్లు తీశాడు.

## స్పోర్ట్స్

### 9 ఏళ్ల తర్వాత టాప్-2లోకి..
### ప్లే ఆఫ్స్‌లో బెంగళూరు రికార్డు ఎలా ఉందంటే?



ప్రతి ఐపీఎల్ సీజన్ ఆరంభంలో ఆర్సీబీ అభిమానుల నోటి నుంచి ఎక్కువగా వినిపించే మాట.. 'ఈసాలా కప్ నమదే' (ఈసారి కప్ మనదే). ఈ సారి ఆ కల నెరవెరే అవకాశముంది. ఐపీఎల్ 2025కు ముందు జట్టులో భారీ మార్పులు చేసిన ఆర్సీబీ అన్ని విభాగాల్లో దుర్భేద్యంగా తయారైంది. లీగ్ ఆరంభం నుంచే మేటి జట్లకు షాకిస్తూ వరుసగా విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో టాప్-2లో నిలిచింది. తొమ్మిదేళ్ల తర్వాత బెంగళూరు క్వాలిఫయర్-1కు అర్హత సాధించడం విశేషం. మునుపెన్నడూ లేనంత విధంగా బలంగా కనిపిస్తోన్న బెంగళూరు ఈ సారి టైటిల్ కరవును తీర్చుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఫైనల్ చేరడానికి రెండు అవకాశాలుండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. మరి ఇప్పటివరకు ఆర్సీబీ ఎన్నిసార్లు ప్లే ఆఫ్స్ చేరింది, ఎలాంటి ప్రదర్శన చేసిందో ఓ లుక్కేద్దాం.

**మూడేళ్లలో రెండుసార్లు మిస్**

తొలి నాలుగు సీజన్లలో మూడు సార్లు ప్లేఆఫ్‌కు చేరిన ఆర్సీబీ.. మూడేళ్ల వ్యవధిలో రెండుసార్లు త్రుటిలో టైటిల్‌ను చేజార్చుకుంది. అప్పట్లో చెన్నై తర్వాత అత్యంత విజయమైన జట్టు బెంగళూరే. తొలి సీజన్‌లో ఏడో స్థానంలో నిలిచిన ఆ జట్టు తర్వాతి సీజన్ (2009)లో అద్భుత ప్రదర్శన చేస్తూ ఫైనల్‌కు చేరింది. సెమీ ఫైనల్‌లో చెన్నైని ఆరు వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. కానీ, టైటిల్ పోరులో హైదరాబాద్ చేతిలో 6 పరుగుల తేడాతో ఓటమిపాలై కప్‌ను అందుకోలేకపోయింది. అనంతరం మూడో సీజన్ (2010)లోనూ మెరుగైన ప్రదర్శనతో సెమీస్‌కు చేరింది. అయితే ముంబయి చేతిలో 35 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసి టోర్నీ నుంచి వైదొలిగింది. 2011లో బెంగళూరు జూలు విదిలించింది. గేల్ విధ్వంసంతో వరుసగా ఏడు విజయాలు సాధించింది. 19 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ప్లేఆఫ్‌కు చేరింది. అయితే క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో చెన్నై చేతిలో ఆరు వికెట్ల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. అనంతరం ముంబయితో జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో అదరగొట్టింది. 43 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్‌కు చేరింది. కానీ, చెన్నై చేతిలో బెంగళూరుకు మరోసారి భంగపాటు తప్పలేదు. తుది పోరులో 58 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసి టైటిల్‌ను మరోసారి కోల్పోయింది. 2012, 2013, 2014 సీజన్లలో బెంగళూరు లీగ్ దశను దాటలేకపోయింది. కానీ, 2015లో మూడో స్థానంలో నిలిచి ప్లేఆఫ్‌కు చేరింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్‌ను చిత్తుచిత్తుగా ఓడించింది. కానీ, చెన్నైతో జరిగిన క్వాలిఫయర్-2లో ఆర్సీబీకి చుక్కెదురైంది.



# సూపర్ హీరో కాన్సెప్ట్‌తో 'మిరాయ్'..

'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా వైడ్ గుర్తింపు తెచ్చుకున్న తేజ సజ్జా.. ఇప్పుడు మరోసారి సూపర్ హీరోగా అలరించేందుకు సిద్ధమైపోయాడు. 'మిరాయ్' మూవీతో రాబోతున్నాడు. తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. అలానే మూవీ కొత్త రిలీజ్ తేదీని కూడా ప్రకటించారు. తేజ సజ్జా హీరోగా నటిస్తున్న 'మిరాయ్'లో పవర్‌ఫుల్ విలన్‌గా మంచు మనోజ్ కనిపించబోతున్నాడు. టీజర్ అయితే బందోబస్తుగా ఉంది. ప్రభాస్ 'కల్కి' తరహాలో త్రేతా యుగం, కలియుగం మధ్య ఏదో లింక్ ఉన్నట్లు చూపించారు. విజువల్స్ మాత్రం టాప్ నాచ్ ఉన్నాయి. అలానే లొకేషన్స్ కూడా అదిరిపోయాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్?తో నిర్మించింది. తొలుత అనుకున్నట్లు ఆగస్టు 1న కాకుండా సెప్టెంబరు 5న ఏడు భాషల్లో రిలీజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మరి తేజ సజ్జా ఈసారి హిట్ కొడితే.. పాన్ ఇండియా వైడ్ హీరోగా సెటిలైపోవచ్చు. విలన్‌గా మనోజ్ కూడా అంచనాలు పెంచేలా కనిపించాడు. చివర్లో రాముడి ఎంట్రీ ఉందన్నట్లు చూపించి ఆసక్తి పెంచారనే చెప్పొచ్చు.

## కథ నచ్చడంతో నేనే నిర్మించా: రూపేష్



"ప్రస్తుతం మన సినిమాల్లో స్వచ్ఛమైన ప్రేమను చూపించడం లేదు. మా 'షష్టిపూర్తి' చిత్రంలో కుటుంబ అంశాలతో పాటు అన్ని రకాల భావోద్వేగాలను చూపించాం. అలాగే అందమైన ప్రేమకథ కూడా ఉంది. ఇందులోని పాత్రల్ని చూస్తే తమని తాము చూసుకున్నట్టుగా ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు" అని హీరో%-%నిర్మాత రూపేష్ తెలిపారు. రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో, రూపేష్, ఆకాంక్షా సింగ్ జంటగా నటించిన చిత్రం 'షష్టిపూర్తి'. పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్‌పై రూపేష్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 30న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో రూపేష్ విలేకరులతో మాట్లాడుతూ%-% "షష్టిపూర్తి' కథను రాజేంద్ర ప్రసాద్‌గారి కోసమే పవన్ ప్రభ రాసుకున్నారు. ఆయన కొడుకు పాత్ర కోసం నన్ను సంప్రదించారు. పవన్‌గారు చెప్పిన ఈ కథ బాగా నచ్చడంతో ఈ కథని రాజీ పడకుండా తీయాలనే ఆలోచనతో నేనే నిర్మించాను. ఔట్‌పుట్ చూసుకున్నాక... కథ విన్నప్పుడు కంటే రెండింతల సంతృప్తి కలిగింది. పవన్‌గారు అంత బాగా తెరకెక్కించారు. మా చిత్రానికి ఇళయరాజా, తోట తరణివంటి పెద్ద సాంకేతిక నిపుణులు పని చేయడంతో బడ్జెట్ అనుకున్న దాని కంటే ఎక్కువైంది. అయితే ఆ ఖర్చు అంతా తెరపై కనిపిస్తుంది. మా ఆయి ప్రొడక్షన్స్ అంటే మా అమ్మ ప్రొడక్షన్ అని అర్థం. నేను నటించిన తొలి చిత్రం '22'. అయితే ముందుగా 'షష్టిపూర్తి' విడుదలవుతోంది. '22'ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాం. నా తర్వాతి సినిమాలకు రెండు మూడు కథలు సిద్ధంగా ఉన్నాయి" అని చెప్పారు.



# ఆ సినిమాకి వెళ్తే హీరో కార్తీని థియేటర్ నుండి బయటకు నెట్టేశారా!

సూర్య తమ్ముడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత తనదైన టాలెంట్‌తో మంచి పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకున్నాడు హీరో కార్తి. పరుత్తివీరన్ (2007) సినిమాతో నటుడిగా అడుగుపెట్టిన కార్తీ అంతకముందు మణిరత్నం దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించాడు. కార్తి సినిమాలకి తమిళంలోనే కాక తెలుగులోను మంచి క్రేజ్ ఉంది. ఆయన పలు తెలుగు సినిమాలలోను నటించి మెప్పించాడు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తూ పోతున్నారు కార్తి. ఇప్పుడు ఆయనకి సంబంధించిన ఒక ఆసక్తికరమైన వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. కార్తీకి చిన్నప్పటి నుండి సినిమాలు అంటే చాలా పిచ్చి. ఏ కొత్త సినిమా వచ్చిన వెంటనే చూడాల్సిందే. కాలేజీ రోజుల్లో చదువుకునేటప్పుడు 'రంగీలా' సినిమాని ఎన్నిసార్లు చూశానో లేక్కే లేదు అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఇక ఆ సినిమాలోని తన్హా తన్హా పాటకు ఫిదా అయిపోయి తరుచూ థియేటర్‌కి వెళ్లి ఆ పాటని చూసేవాడట. ఒకసారి టిక్కెట్‌కి డబ్బులు లేకపోవడం వలన దొంగచాటుగా థియేటర్‌కి వెళ్ళాను. నా హడావిడి చూసి థియేటర్ సిబ్బంది టిక్కెట్ అడగడంతో నా దగ్గర లేదని చెప్పాను. దాంతో నన్ను బయటకి గెంటేశారు. అప్పుడు పంతానికి పోయి ఆ నెక్స్ట్ షోకే టిక్కెట్ తీసుకుని మళ్లీ సినిమా చూశా అని తన చిన్ననాటి ఘటనను గుర్తుచేసుకున్నారు కార్తి. కేవలం సినిమా కోసమే కాదు, సంగీతంపై తనకున్న ఇష్టం అలా ఉండేదని కార్తి వెల్లడించారు. ఇక కాలేజీ చదివే రోజుల్లో టికెట్ లేకుండా వెళ్లిన కార్తి, ఇప్పుడు కోలీవుడ్?లో స్టార్ హీరోగా ఓ వెలుగు వెలుగున్నారు. 'ఆవారా' సినిమాతో అదరగొట్టిన కార్తి ఆ తర్వాత 'యుగానికి ఒక్కడు', 'ఊపిరి' 'శకుని', 'ఖాకీ', 'ఖైదీ' సినిమాలతో తనకంటూ ఫ్యాన్ బేస్ ఏర్పర్చుకున్నారు.



# ఆ సినిమా ఎందుకు చేశావ్ అని అడిగారు

బిగ్‌బాస్ 2వ సీజన్‌లో పాల్గొని గుర్తింపు తెచ్చుకున్న నందిని రాయ్.. తర్వాత చాలా సినిమాల్లో నటించింది. కానీ దళపతి విజయ్ 'వారసుడు' చేసి మాత్రం తప్పు చేశానని అంటోంది. అందుకు గల కారణాన్ని కూడా చెప్పుకొచ్చింది. మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈమె.. మిస్ ఆంధ్రప్రదేశ్‌గానూ నిలిచింది. ప్రస్తుతం అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. ఎక్కువగా బోల్డ్ రోల్స్ చేస్తూ ఫేమస్ అయింది. వారసుడు చిత్రంలో నటించడం గురించి మాట్లాడిన నందిని రాయ్.. 'విజయ్ సర్ 'వారసుడు'లో నాది చిన్న రోల్ కాదు. నెరేషన్ ఇచ్చినప్పుడు ప్రకాశ్ రాజ్ కూతురు పాత్ర, శ్రీకాంత్‌ని రెచ్చగొట్టి అతడి కుటుంబాన్ని విడదీయాలి. ఇదంతా షూటింగ్ కూడా చేశారు. కానీ ఎడిటింగ్‌లో సీన్లన్నీ తీసేశారు. మొత్తంగా చూస్తే మూవీలో 2 నిమిషాలు కూడా లేదు నా పాత్ర. రిలీజ్ తర్వాత ఎందుకు ఈ సినిమా చేశావ్ అనే ప్రశ్నలు వచ్చాయి. ఈ మూవీ చేసినందుకు మాత్రం బాధపడ్డాను. ఇదంతా నేను ఊహించలేదు. ఆ చిత్రం వల్ల నాపై నెగిటివ్ ఇంపాక్ట్ వచ్చింది. వారసుడు తరహా పాత్రలు మళ్లీ చేయను' అని చెప్పుకొచ్చింది. 2011లో '040' అనే తెలుగు సినిమాతో నందిని రాయ్ నటిగా మారింది. సుధీర్ బాబు 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రంలో హీరోయిన్ రోల్ పడింది. కానీ పెద్దగా ఉపయోగపడలేదు. సిల్లీ ఫెలోస్, శివరంజని, సీఎస్ఐ సనాతన్, భాగ్ సాలే తదితర చిత్రాలైతే చేసింది గానీ గుర్తింపు మాత్రం అంతంత మాత్రంగానే వచ్చింది. అలానే తన అనారోగ్య సమస్యల గురించి కూడా నందిని రాయ్ బయటపెట్టింది. గతంలో స్నేహితులతో కలిసి గోవా వెళ్లినప్పుడు బీచ్‌లో ఎంజాయ్ చేస్తున్నా. నీటిలో ఒక గుడ్డ.. నా కాలికి పదేపదే తగులుతూ ఉంది. ఎన్నిసార్లు వదిలినా నా కాలికి చుట్టుకుంది. తీరా తీసి చూస్తే అందులో ఎవరికో చేతబడి చేసి రెండు బొమ్మలు, సూదులు గుచ్చి ఉన్నాయి. పువ్వులు, ఎవరిదో జుట్టు కూడా ఉంది. ఆ షాక్‌తో చాలా డిస్టర్బ్ అయ్యాను. మూడు రోజులు జ్వరంతో బాధపడ్డాను. దాని తర్వాత కొన్ని రోజులు అనారోగ్య సమస్యలు వేధించాయి. చావు మీద భయం వచ్చింది. దీంతో ఇంట్లో నుంచి బయటకు రావడానికి దాదాపు రెండేళ్లు పట్టింది. అప్పుడు సినిమా ఆఫర్స్ వచ్చినా అనారోగ్యం వల్ల చేయలేకపోయాయను. ఆ మూవీస్ చేసుంటే నాకు సక్సెస్ వచ్చి ఉండేదేమో అని భావోద్వేగానికి గురైంది.

## కన్నప్ప నుంచి 'శ్రీకాళహస్తి' ఫుల్ సాంగ్ విడుదల




టాలీవుడ్ నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'కన్నప్ప' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, విడుదలకు నెల రోజుల సమయం మాత్రమే ఉండటంతో ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేశారు మంచు విష్ణు. ఈ నేపథ్యంలోనే సినిమాలోని ఒక ప్రత్యేక భక్తి గీతాన్ని తాజాగా విడుదల చేశారు మేకర్స్. 'కన్నప్ప' చిత్రం నుండి "శ్రీకాళహస్తి" అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ భక్తి గీతానికి ఒక ప్రత్యేక ఆకర్షణ తోడైంది. మంచు విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా ఈ పాటను ఆలపించారు. వారి గాత్రం ఈ పాటకు మరింత ఆధ్యాత్మికతను జోడించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. స్టీఫెన్ దేవస్సీ ఈ పాటకు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ ఆధ్యాత్మిక గీతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటూ, సినిమాపై అంచనాలను పెంచుతోంది. ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ మరియు అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com